

ప్రజా దినపత్రిక
# సూర్య
www.suryaa.com

ఉత్తరాంధ్ర
విశాఖపట్నం, శ్రీకాకుళం, విజయనగరం

మంగళవారం 23-12-2025 పేజీలు: 11


# గూగుల్ డేటా భూములపై రగడ...!



2వ పేజీలో

- ఆలయ భూముల విషయంలో కొత్త వివాదాలు
- సింహాచలం భూములను డేటా సెంటర్‌కు కేటాయించడంపై అభ్యంతరాలు
- ఆలయ భూములను ఆలయ అభివృద్ధి పనులకే వినియోగించాలని డిమాండ్
- కూటమి సర్కార్ నిర్ణయంపై హిందూ సంఘాల ఆగ్రహం
- ఆలయ భూముల కేటాయింపు నిర్ణయాన్ని వెనక్కి తీసుకోవాలని డిమాండ్

# గోమాంసం కేసులో పురోగతి..!

- కోర్టు ఆదేశాలను అమలు చేసిన పోలీసులు
- 189 టన్నుల గోమాంసం ఖననం
- సీపీ ఆదేశాలతో వేగవంత విచారణ చేపట్టిన డీసీపీ, ఏసీపీ
- ఇప్పటికే ఈ కేసులో కొందరు అరెస్టు
- అధికారుల పనితీరుపై సీపీ హర్షం



3 లో

## పీసా మహోత్సవ్ వేడుకకు వేదికగా విశాఖ

- నేటి నుంచి విశాఖలో అట్టహాసంగా ప్రారంభం
- 10 రాష్ట్రాల నుంచి 1500 మంది క్రీడాకారులు రాక



3వ పేజీలో

## చిల్డ్రన్ ఏరీనా వద్ద వైసీపీ ఆందోళన..



2వ పేజీలో

## విశాఖ జూలో సింహం పిల్ల మృతి..




3 లో

# గూగుల్ డేటా భూములు పై రగడ...!

(విశాఖపట్నం : మేజర్ న్యూస్)

విశాఖలో త్వరలో ఏర్పాటు చేయనున్న ఏఐ డేటా సెంటర్ విషయంలో కూటమి సర్కార్ తీసుకున్న నిర్ణయంపై హిందూ సంఘాలు అభ్యంతరం వ్యక్తం చేస్తున్నాయి. అభివృద్ధి పేరుతో దేవాలయ భూములను తీసుకునేందుకు రాష్ట్ర ప్రభుత్వం విడుదల చేసిన జీవో పై మండి పడుతున్నాయి. కూటమి సర్కారు అధికారంలోకి వచ్చిన తర్వాత చాలావరకు అభివృద్ధి జరుగుతుంది అనేది వాస్తవం అయినప్పటికీ ఈ విషయంలో కేంద్ర ప్రభుత్వ సహకారం పూర్తిగా ఉందన్నది కూడా వాస్తవమే. కేంద్ర బిజెపి నాయకత్వం ఆంధ్రప్రదేశ్ అభివృద్ధికి కట్టుబడి ఉండడంతో పూర్తిస్థాయిలో ఈ రాష్ట్ర అభివృద్ధికి తోడ్పడుతుంది. అయితే కూటమి సర్కార్ లో ఉన్న జనసేన పార్టీకి ఇచ్చిన గుర్తింపు బీజేపీ పార్టీకి ఇవ్వడం లేదని విమర్శలు వస్తున్నాయి. చాలావరకు బిజెపి నేతల నిర్ణయాలను పరిగణలోకి తీసుకోకుండా టిడిపి నాయకత్వం ఏకపక్షంగా వ్యవహరించడం పట్ల సర్వత్ర విమర్శలు వచ్చి పడుతున్నాయి. చాలా విషయాలలో టిడిపి నాయకత్వం బిజెపిని పక్కన పెట్టినట్లు ప్రచారం జరుగుతుంది. బిజెపిలో భాగమైన కొన్ని హిందూ సంఘాలు దీనిపై బహిరంగంగానే తమ అభిప్రాయాలను వ్యక్తం చేస్తున్నాయి. విశాఖలో త్వరలో ఏర్పాటు చేయనున్న ఏఐ డేటా సెంటర్ కు భూముల కేటాయింపు విషయంలో కూటమి సర్కార్ తీసుకున్న నిర్ణయం ఇప్పుడు వివాదాలకు కేంద్ర బిందువుగా మారింది. సింహాచలం దేవస్థానం భూములను డేటా సెంటర్ కి కేటాయిస్తున్నట్లు ప్రభుత్వం జీవో విడుదల చేయడం ఇప్పుడు చర్చనీయాంశంగా మారింది. దీంతో హిందూ సంఘాలు తీవ్ర స్థాయిలో మండిపడుతున్నాయి. విశ్వ హిందూ పరిషత్ విశాఖ శాఖ దీనిపై బహిరంగంగానే లేఖ విడుదల చేసింది. ప్రభుత్వం తీసుకున్న నిర్ణయంపై తన అభిప్రాయాన్ని స్పష్టం చేసింది. ప్రభుత్వం చాలా తొందరపాటుగా తప్పుడు తీసుకుందని విశ్వహిందూ పరిషత్ ఆగ్రహం వ్యక్తం చేస్తుంది. రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి కొణిదెల పవన్ కళ్యాణ్ కు విశాఖపట్నం జిల్లా కలెక్టర్ ద్వారా తమ అభిప్రాయాన్ని వ్యక్తపరిచారు. రాష్ట్ర అభివృద్ధికి విశ్వహిందూ పరిషత్ వ్యతిరేకంకాదని, కానీ అభివృద్ధి పేరుతో ఆలయ భూములను పంచడాన్ని తీవ్రంగా వ్యతిరేకిస్తోందని విశ్వహిందూ పరిషత్ విశాఖ మహానగర్ అధ్యక్షుడు కందర్ప విశ్వనాథ్ పేర్కొన్నారు. విశాఖపట్నం ముడసర్లోవ పార్క్ ఎదురు జైలు పక్కన ఉన్న సింహాచలం అప్పన్న దేవాలయానికి చెందిన సుమారు 150 ఎకరాల భూమిని అభివృద్ధి పేరుతో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం గూగుల్ సంస్థకు కేటాయించడానికి జీఓ విడదెలైనట్లు తెలుస్తోందన్నారు. ఆలయ భూముల కేటాయింపును విశ్వహిందూ పరిషత్ తీవ్రంగా వ్యతిరేకిస్తోందని చెప్పారు. అభివృద్ధి పేరుతో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం జారీ చేసిన ఆలయ భూముల జీవోను ను వెంటనే రద్దు చేయాలని డిమాండ్ చేశారు. రాష్ట్రాల ఉన్నత న్యాయ స్థానాలతో పాటు దేశ ఉన్నత న్యాయస్థానమైన సుప్రీంకోర్టు సందర్భాల్లో దేవాలయాల ఆస్థులు, దేవాలయాల అభివృద్ధికితప్ప ఇతర అవసరాలకు వాడకూడదని అనేకతీర్పులు ఇచ్చాయన్నారు. కానీ ఆ తీర్పులను ప్రభుత్వం తుంగలోతొక్కి అభివృద్ధి పేరుతో ఇష్టానుసారంగా అయిన వారికి వారికి కట్టబెడుతూనే ఉందని ఆరోపించారు. అభివృద్ధి పేరుతో రాష్ట్ర ప్రభుత్వం దేవాలయ భూములను కేటాయించడం లాంటి అనైతిక చర్యలను విశ్వ హిందూ పరిషత్ తీవ్రంగా వ్యతిరేకిస్తోందన్నారు. దేవాలయాల భూముల ఆస్తులను ప్రభుత్వంతో సహా ప్రభుత్వంతో సహా ఇతరులెవ్వరూ, అన్యాక్రాంతం కాకుండా గట్టి చర్యలు తీసుకోవాలని "హైందవ శంఖారావం" తీర్మానంలో భాగంగా విశ్వహిందూ పరిషత్ రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరుతోందన్నారు.


Regd. No. 489/1997
విశ్వ హిందూ పరిషత్
విశాఖపట్నం - ఆంధ్రప్రదేశ్
(Visua Hindu Parishad, Vishakhapatnam, Andhra Pradesh)
55-10-4, 1st Floor, MMTC Colony, H.B. Colony (P.O), Vishakhapatnam -530 022.

| Prof. K. Viswanath | Sri G.V. Narayana | Sri P.D. Prasada Rao |
|---|---|---|
| President | Secretary | Treasurer |
| (94401 81069) | (99087 29298) | (94409 13882) |

రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి వర్యులు
శ్రీ కొణిదెల పవన్ కళ్యాణ్ గారికి
విశాఖపట్నం జిల్లా కలెక్టర్ గారి ద్వారా.

విశాఖపట్నం
తేది:

గౌరవనీయ,

రాష్ట్ర అభివృద్ధికి విశ్వహిందూ పరిషత్ వ్యతిరేకంకాదు.
కానీ అభివృద్ధి పేరుతో ఆలయ భూములను పంచడాన్ని తీవ్రంగా వ్యతిరేకిస్తోంది.
********

విశాఖపట్నం ముడసర్లోవ పార్క్ ఎదురు జైలు పక్కన ఉన్న సింహాచలం అప్పన్న దేవాలయానికి చెందిన సుమారు 150 ఎకరాల భూమిని అభివృద్ధి పేరుతో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం గూగుల్ సంస్థకు కేటాయించడానికి జిఓ విడుదలైనట్లు తెలుస్తోంది. ఆలయ భూముల కేటాయింపును విశ్వహిందూ పరిషత్ తీవ్రంగా వ్యతిరేకిస్తోంది. అభివృద్ధి పేరుతో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం జారీ చేసిన ఆలయ భూముల జిఓ ను వెంటనే రద్దు చేయాలి.

రాష్ట్రాల ఉన్నత న్యాయ స్థానాలతో పాటు దేశ ఉన్నత న్యాయస్థానమైన సుప్రీంకోర్టు అనేక సందర్భాల్లో దేవాలయాల ఆస్తులు, దేవాలయాల అభివృద్ధికితప్ప ఇతర అవసరాలకు వాడకూడదని అనేకతీర్పులు ఇచ్చాయి.

కానీ ఆ తీర్పులను ప్రభుత్వం తుంగలోతొక్కి అభివృద్ధి పేరుతో ఇష్టానుసారం అయిన వారికి కట్టబెడుతూనే ఉంది. అభివృద్ధి పేరుతో రాష్ట్ర ప్రభుత్వం దేవాలయ భూములను కేటాయించడం లాంటి అనైతిక చర్యలను విశ్వ హిందూ పరిషత్ తీవ్రంగా వ్యతిరేకిస్తోంది.

దేవాలయాల భూములను/ఆస్తులను ప్రభుత్వంతోసహా ఇతరులెవ్వరూ, అన్యాక్రాంతం చేయకుండా గట్టి చర్యలు తీసుకోవాలని "హైందవ శంఖారావం" తీర్మానంలో భాగంగా విశ్వహిందూ పరిషత్ రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరుతుంది.

భవదీయ
ప్రొ: కందర్ప విశ్వనాథ్
అధ్యక్షుడు,విశ్వహిందూ పరిషత్ విశాఖ మహానగర్

## శాంతి భద్రత రక్షణకు అవుట్ పోస్ట్ ఏర్పాటు

### - ప్రారంభించిన డీసీపీ మేరీ ప్రశాంతి



**గోపాలపట్నం, డిసెంబర్ 22, మేజర్‌న్యూస్:** శాంతి భద్రతలను రక్షించి పోలీసు శాఖను ప్రజలకు మరింత చేరువ చేయడానికి ఔట్‌పోస్ట్ ఏర్పాటు చేశామని లా అండ్ ఆర్డర్ డిసిపి మేరీ ప్రశాంతి అన్నారు. ఈ మేరకు ఎయిర్పోర్ట్ పోలీస్ స్టేషన్ పరిధి ఓల్డ్ కరాస పెట్రోల్ బంకు వద్ద ఎయిర్పోర్ట్ పోలీస్ స్టేషన్ అవుట్ పోస్టు ను వెస్ట్ ఏసిపి పృథ్వీ తేజ, సిఐ వి.శంకరనారాయణ, స్థానికులతో కలిసి సోమవారం ఆమే ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమే మాట్లాడుతూ ప్రజలు భద్రత, శాంతి భద్రతల పరిరక్షణ కల్పించడంతో పాటు ప్రజలకు రక్షణ కల్పించడానికి పోలీసుఅవుట్‌పోస్ట్ ఏర్పాటు చేశామన్నారు. అనంతరం ఏసిపి పృథ్వీ తేజ మాట్లాడుతూ అసాంఘిక కార్యకలాపాలు జరగకుండా నియంత్రించడానికి చర్యలు చేపడుతున్నామన్నారు. అవుట్‌పోస్టు లో నలుగురు సిబ్బంది విధులు నిర్వహిస్తారన్నారు ఇద్దరు బైక్ పై పెట్రోలింగ్ విధులు నిర్వహిస్తారని ప్రజలకు 24 గంటలు అందుబాటులో ఉంటారని అన్నారు. మాదక ద్రవ్యాలు వల్ల కలిగే అనర్థాలను విద్యార్థులకు, యువతకు, ప్రజలకు ఎప్పటికప్పుడు వివరిస్తున్నామన్నారు. సైబర్ మోసాలు, మహిళల భద్రత, రహదారి భద్రత పట్ల అవగాహన కల్పిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో 52 వ వార్డు టిడిపి అధ్యక్షుడు వై.తిరుమలరావు, విశాఖ వ్యవసాయ మార్కెటింగ్ కమిటీ వైస్ చైర్మన్ వెంకుమహంతి చంద్రశేఖర్, నగర ప్రధాన కార్యదర్శి మందలపు వాసుదేవరావు, ఎన్ ఏడి శివాలయం మాజీ కమిటీ మెంబర్ పూసపాటి బలభద్ర రాజు, ట్రాఫిక్ వాలంటీర్ ఆలివ్ సతీష్, ఎస్సైలు సి. హెచ్.కార్తీక్, నాగమణి, ఏఎస్సై లు సిబ్బంది స్థానిక నాయకులు మహిళలు తదితరులు పాల్గొన్నారు.

# చిల్డ్రన్ ఏరీనా వద్ద వైసీపీ ఆందోళన..

**- ఏరీనా అద్దెకి ఇచ్చి తాళాలు వేశారు.**

**- అధికారికంగా విఎంఆర్డీఏకు రూ.71,300 చెల్లించం**

**- పార్టీ లో చేరుకులు పై ఓర్వలేక కుట్రలు చేస్తున్నారు..**

(విశాఖ సిటీ , మేజర్ న్యూస్)

విశాఖలో వైకాపా లో భారీ చేరికలపై కూటమి ప్రభుత్వం కుట్రలు చేస్తుందని జిల్లా వైస్సార్ సీపీ శ్రేణులు ఆగ్రహం వ్యక్తం చేశారు.విశాఖ జిల్లా వై.యస్.ఆర్. కాంగ్రెస్ పార్టీలోకి ధర్మాన ఆనంద్ వందలాది మంది అనుచరులతో కలిసి సోమవారం చేరేందుకు విఎంఆర్డీఏకు రూ.71,300 చెల్లించి అధికారికంగా అనుమతి తీసుకున్నారు. ఈ కార్యక్రమానికి వందలాది మంది ప్రజలు, పార్టీ నాయకులు వుడా చిల్డ్రన్ థియేటర్ వద్దకు చేరుకోగా, వైయస్సార్సీపీలో జరుగుతున్న భారీ చేరికలను చూసి ఓర్వలేకపోయిన కూటమి నేతలు అనుమతి లేదంటూ వుడా చిల్డ్రన్ థియేటర్ సిబ్బందితో గేటుకు తాళం వేసేశారు.ఈ ఘటనను నిరసిస్తూ విశాఖ జిల్లా పార్టీ అధ్యక్షులు కె.కె. రాజు ఆధ్వర్యంలో చిల్డ్రన్ థియేటర్ గేటు వద్ద భారీగా వైకాపా శ్రేణుల తో తీవ్ర నిరసన వ్యక్తం చేశారు.చంద్రబాబు సర్కార్ కుట్ర చేసిన ఆగేది లేదని చైల్డ్రన్స్ ఎరిన్ గేటు ముందే ధర్మాన ఆనంద్ పాటు మరెందరో నాయకులు,కార్యకర్తలకు పార్టీ కండువా కప్పి వైయస్సార్సీపీ లోకి అధికారికంగా ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో మాజీ మంత్రివర్యులు, అనకాపల్లి జిల్లా అధ్యక్షులు శ్రీ గుడివాడ అమర్నాద్ , తూర్పు నియోజకవర్గ సమన్వయకర్త మొల్లి అప్పారావు , శాసన మండలి సభురాలు వరుదు కల్యాణి, డిప్యూటీ మేయర్ కటుమూరి సతీష్, రాష్ట్ర పార్టీ అధికార ప్రతినిధి





కొండా రాజీవ్ గాంధీ , కార్పొరేట్లు అనిల్ కుమార్ రాజు , పార్టీ నాయుకులు పేర్లు విజయ చంద్ర , అల్లంపల్లి రాజ బాబు, పి.వి.నారాయణ, అంబటి శైలేష్, ముత్తసునిల్, బెవర జగదీష్ , పితల వాసు , కనక ఈశ్వర రావు , శివ రెడ్డి , చోలిమ్గి నాగేశ్వర్ రావు ,మిసిల ప్రదీప్ , పోతిన హరికృష్ణ , నూక రాజు,శివ రెడ్డి, నాయకులు,కార్యకర్తలు అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

# నేత్ర లోపాల పరిష్కారంలో ఆక్యులోప్లాస్టీ కీలక పాత్ర

### - ఎల్ వి ప్రసాద్ ఆసుపత్రి వైద్య నిపుణులు



**ఆరిలోవ, డిసెంబర్ 22, మేజర్‌న్యూస్:** ఎల్ వి ప్రసాద్ నేత్ర వైద్య శాల ఆంధ్రప్రదేశ్, తెలంగాణ, కర్ణాటక మరియు ఒడిశా రాష్ట్రాలలో పటిష్టమైన నెట్ వర్క్ కలిగిన పేరొందిన నేత్ర వైద్యశాల. గ్రామాల నుండి నగరాల వరకు సమజామలోని అన్ని వర్గాల వారికి నేత్ర వైద్య సేవలు అందుబాటులో ఉంచాలని ఎల్.వి ప్రసాద్ నేత్ర వైద్య శాల నిరంతరం కృషిచేస్తున్న వైద్య పరిశోధక సంస్థ. నేత్ర వైద్య శాల ఆక్యులో ప్లాస్టి చికిత్స నేత్ర వైద్య చికిత్సలో ఒక ప్రత్యేక విధానం కల్పిస్తుంది.ఎల్ వి ప్రసాద్ నేత్ర వైద్య శాల జి.ఎం.ఆర్ వరలక్ష్మి క్యాంపస్, విశాఖపట్నం క్యాంపస్ డాక్టర్ సునీత గవర, డాక్టర్ లావణ్య మద్ది, కన్సల్టెంట్స్ ఆప్తాల్మిక్ ప్లాస్టిక్ సర్జరీ , ఫేసియల్ ఏస్తేటిక్స్ మాట్లాడుతూ కంటికి సంబంధించి ఎలాటి సమస్యను ఉపేక్షించ కూడదు అన్నారు. అది చిన్న లోపమైన కంటి పైన పెద్ద ప్రభావం చూప వచ్చును. అందువలన కంటి దృష్టిని మరియు కంటి పరిసరాలను సంరక్షించుటకు అవసరమైన ప్రక్రియలకు ప్రాధాన్యత ఇవ్వాలని వారు సూచించారు. శరీర భాగాలాలో నేత్రం అత్యంత ప్రాధానమైనది. దానికి ఎలాటి సమస్య ఎదురైనా నేత్ర వైద్య నిపుణుల సలహాలు పొందవలసినదిగా ఈ సందర్భంగా సూచిస్తున్నారు.

# పీసా మహోత్సవ్ వేడుకకు వేదికగా విశాఖ

## – ఉత్సవ్ మస్కట్ కృష్ణజింక, పీసా రన్ టీషర్టు, టోపీలు, బెలూన్ ఆవిష్కరణ

**(విశాఖపట్నం : మేజర్ న్యూస్)**

విశాఖ వేదికగా ఎంతో ప్రతిష్టాత్మకంగ పీసా (ద పంచాయత్ ఎక్స్టెన్షన్ టు షెడ్యూల్ ఏరియాస్) 1996 చట్టం వార్షికోత్సవాన్ని నిర్వహిస్తున్నట్లు కేంద్ర పంచాయతీ రాజ్ మంత్రిత్వ శాఖ జాయింట్ సెక్రటరీ ముక్తా శేఖర్, ఏపీ పంచాయతీ రాజ్ కమిషనర్ కృష్ణతేజ తెలిపారు. ఈ కార్యక్రమానికి సంబంధించి ఉత్సవ్ మస్కట్ కృష్ణజింక, పీసా రన్ టీషర్టు, టోపీలు, బెలూన్ ఆవిష్కరించారు. అనంతరం సోమవారం సాయంత్రం నిర్వహించిన మీడియా సమావేశంలో వారు మాట్లాడుతూ ఈనెల 23, 24వ తేదీల్లో విశాఖపట్టణం వేదికగా పీసా మహోత్సవ్ వేడుకను నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు. ఈ మేరకు పటిష్ట ఏర్పాట్లు చేశామని, పది రాష్ట్రాల నుంచి సుమారు 1500 మంది క్రీడాకారులు హాజరవుతున్నారని తెలియజేశారు. వారి భాగస్వామ్యంతో కబడ్డీ, ఆర్చరీ పోటీలు, గిరిజన సంస్కృతులను, సంప్రదాయాలను ప్రతిబింబిస్తూ ప్రదర్శనలు ఉంటాయని పేర్కొన్నారు. 23వ తేదీ ఉదయం 6 గంటలకు ఆర్కే బీచ్ రోడ్డులో 10కె పీసా రన్ జరుగుతుందని, తదనంతరం 9 గంటలకు పోర్టు ఇండోర్ స్టేడియంలో కబడ్డీ సెమీఫైనల్ మ్యాచ్ లు ప్రారంభమవుతాయని తెలిపారు. 10 గంటల నుంచి క్రికెట్ స్టేడియంలో మహిళలు, పురుషుల జట్ల ఆధ్వర్యంలో ఆర్చరీ



పోటీలు జరుగుతాయని వివరించారు. అలాగే మధ్యాహ్నం 2.30 గంటల నుంచి క్రీడాకారులు, అధికారులు, గిరిజన ప్రజల ఆధ్వర్యంలో డెమో క్రీడాపోటీలు జరుగుతాయని పేర్కొన్నారు. 24వ తేదీ 11 గంటల నుంచి కళావాణి స్టేడియంలో వివిధ రాష్ట్రాల సంస్కృతీ, సంప్రదాయాలను ప్రతిబింబిస్తూ సాంస్కృతిక ప్రదర్శనలు జరుగుతాయని చెప్పారు. రెండు రోజుల కార్యక్రమాల్లో భాగంగా గిరిజనులు తయారు చేసిన వివిధ రకాల వస్తువులతో కూడిన స్టాళ్లు ఏర్పాటు చేస్తున్నట్లు పేర్కొన్నారు. పీసా మహోత్సవ్ లో అందరూ భాగస్వామ్యమై విజయవంతం చేయాలని కోరారు.

# విశాఖ జూలో సింహం పిల్ల మృతి..



**మధురవాడ :డిసెంబర్ 22 మేజర్ న్యూస్:** విశాఖ లో ఇందిరా గాంధీ జూలాజికల్ పార్క్ ( జూ ) లో విషాదం చోటుచేసుకుంది. 83 రోజుల వయసున్న ఓ ఆడ సింహం పిల్ల సోమవారం తెల్లవారుజామున మృతి చెందింది. గత ఐదు రోజులు గా ఆహారం తీసుకోకపోవడం తో ఈ పిల్ల పశువైద్యుల పర్యవేక్షణలో ఉంది అయి నప్పటికీ పరిస్థితి విష మించడంతో ప్రాణాలు కోల్పోయిందని జూ క్యూరేటర్ జి.మంగమ్మ ఒక ప్రకటనలో తెలిపారు 'ఇంటస్సుసెప్షన్' వైద్యుల పోస్ట్‌మార్టం నివేదిక ప్రకారం 'ఇంటస్సుసెప్షన్' వల్ల రక్త ప్రసరణ ఆగిపోయి మరణం సంభవించిందని అధికారులు వెల్లడించారు జూ లోని జంతువుల సంరక్షణకు తాము అత్యున్నత ప్రాధా న్యతనిస్తున్నామని క్యూరేటర్ పేర్కొన్నారు.

# గో మాంసం కేసులో పురోగతి..!

**(అనందపురం : మేజర్ న్యూస్)**

గో మాంసం కేసులో కోర్టు ఆదేశాలను పాటిస్తూ పోలీసుల సమక్షంలో 189 టన్నుల అక్రమ మాంసాన్ని ఖననం చేశారు. సోమవారం కుసులవాడ పంచాయతీ పరిధిలో గల 116వ సర్వేనెంబర్ ప్రభుత్వ భూమిలో ఈ మాంసాన్ని ఖననం చేశారు. దేశవ్యాప్తంగా సంచలనం రేపిన ఈ కేసులో అటు రాష్ట్ర ప్రభుత్వంపై పోలీసులపై తీవ్ర విమర్శలు వచ్చాయి.ఆనందపురంలోని ఓ కోల్డ్ స్టోరేజ్ లో భారీ ఎత్తున అక్రమంగా నిల్వ ఉంచిన మాంసాన్ని గుర్తించిన అధికారులు కేసు నమోదు చేసి నిర్వాహకులను అదుపులోకి తీసుకొని అరెస్టు చేసి రిమాండ్ కు తరలించారు.అయితే ఈ కేసులో మరికొందరిని అరెస్టు చేయవలసి ఉంది. ఈ మాంసాన్ని విశాఖ నుంచి పోర్టు ద్వారా తరలించేందుకు నిర్వాహకులు ప్రయత్నాలు చేపట్టారు.ఈ క్రమంలోనే ఈ విషయం వెలుగు చూడడంతో అటు పోలీసులు అలర్ట్ అయ్యారు. ఆకస్మిక తనిఖీలు చేపట్టారు. కోల్డ్ స్టోరేజీలో అక్రమంగా నిల్వ ఉంచిన 1,89,737 కేజీల గో మాంసాన్ని సీజ్ చేయడం జరిగింది. అయితే ఈ వ్యవహారం కొన్నాళ్లుగా జరుగుతున్నట్లు ఆరోపణలు కూడా వస్తున్నాయి.. స్థానిక ఆనందపురం పోలీసులు ముందే గుర్తించి తనిఖీలు చేపట్టి కేసులు నమోదు చేసి ఉంటే బాగుండేదని పలువురు తమ అభిప్రాయాలను బాహాటంగా వ్యక్తం చేశారు. ఈ విషయంలో స్థానిక పోలీసుల అండదండలు నిర్వాహకులకు ఉన్నాయనే ఆరోపణలు కూడా వచ్చాయి.దీంతో ప్రతిపక్ష పార్టీలతో పాటు హిందూ ధార్మిక సంఘాలు కూడా పెద్ద ఎత్తున ఆందోళన చేపట్టాయి. కూటమి సర్కార్ పై విరుచుకుపడ్డాయి. ప్రభుత్వ నిర్లక్ష్యం కారణంగా ఇంత వ్యవహారం జరిగిందని ఆరోపణలు గుప్పించాయి. హిందువులు భక్తి భావంతో ఆరాధించే గోవుల మాంసం పెద్ద ఎత్తున ఆనందపురం కోల్డ్ స్టోరేజ్ లో నిల్వ ఉంచడం పై మండిపడ్డాయి. దీనిపై ప్రభుత్వం సీరియస్ గా స్పందించకుండా తేలికగా తీసుకోవడం పట్ల కూడా విమర్శలు వచ్చి పడ్డాయి.అటు మీడియాలో కూడా వరుస కథను రావడంతో చివరకు ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ స్పందించి విశాఖ సిపికి ఫోన్ చేసి ఈ కేసు విషయంలో చాలా సీరియస్ గా ఉండాలని పూర్తిస్థాయిలో సమగ్ర విచారణ జరపాలని ఆదేశించారు. ఇక సీపీ డాక్టర్ శంఖబ్రత బాగ్చి కూడా ఈ కేసు పై దృష్టి సారించి కేసు విచారణ వేగవంతం అయ్యేలాగా కృషి చేశారు. సంబంధిత అధికారులకు ఆదేశాలు జారీ చేసి సమగ్ర విచారణ చేయాలంటూ తెలియజేశారు. ఈ విషయంలో డిసిపి, మణికంత పూర్తిస్థాయిలో పనిచేసే ఈ కేసు ఒక కొలిక్కి వచ్చే విధంగా కృషి చేశారు. అలాగే నార్త్ సబ్ డివిజన్ ఏసిపి అప్పలరాజు కూడా ఈ కేసు విషయంలో పూర్తిగా పనిచేశారు. పోలీసులకు ఈ కేసులు ఎక్కడ రిమార్క్ రాకుండా











వేగవంతమైన చర్యలు తీసుకున్నారు. చివరకు కోర్టు ఆదేశాలు ద్వారా సీజ్ చేసిన మాంసాన్ని ఖననం చేసేందుకు సిద్ధమయ్యారు. సోమవారం 189 మాంసాన్ని ఖననం చేశారు.

## – ఎవరిని వదిలేది లేదు : డిసిపి మణికంఠ

ఈ కేసు విషయంలో నిందితులుగా ఉన్న వారిని ఎవరిని వదిలే ప్రసక్తి లేదని డిసిపి మణికంఠ స్పష్టం చేశారు. ఆయన సోమవారం మీడియాతో మాట్లాడుతూ పోలీసులు చురుగ్గా పనిచేయడం వల్ల కోర్టు స్పష్టమైన ఆదేశాలు జారీ చేసిందని,ఆ ఆదేశాల మేరకు సీజ్ చేసిన గోమాంసాన్ని సోమవారం నాడు కుసులవాడ పంచాయతీ పరిధిలో గల 116 వ సర్వే నంబర్ ప్రభుత్వం భూమిలో ఖననం చేయడం జరిగిందన్నారు. నేడు 189 అక్రమ మాంసాన్ని ఖననం చేసినట్లు వెల్లడించారు. ఇంకా ఈ కేసులో విచారణ కొనసాగుతుందని చెప్పారు. సిపి ఆదేశాల మేరకు సమగ్ర విచారణ జరుగుతుందని పేర్కొన్నారు. ఈ కేసులో ఇంకా నిందితులుగా ఉన్న మరికొందరిని త్వరలోనే అదుపులోకి తీసుకొని పూర్తిస్థాయిలో విచారించి తగు చర్యలు తీసుకోవడం జరుగుతుందని వెల్లడించారు.

## : నార్త్ ఏసీపీ అప్పలరాజు

గో మాంసం కేసులో ఇప్పటికే ముగ్గురు నిందితుల ను అరెస్టు చేసి జైలు కు పంపినట్లు తెలిపారు.ఇంకా ఈ కేసులో మరికొందరు ను అరెస్టు చేస్తామని తెలిపారు. చట్ట వ్యతిరేకమైన పనులు ఎవరు చేసిన ఉపేక్షించేది లేదని మీడియా సమావేశంలో తెలియజేసారు.ప్రస్తుతం ఈ కుసుల వాడ ప్రాంతంలో ఈ గో మాంసం ఖననం ఇంకా కొనసాగుతుందన్నారు.కోర్టు ఆదేశాలు ప్రకారం పూర్తిస్థాయిలో గో మాంసం ఖననం చేస్తామన్నారు.ఈకేసు లో ఎటువంటి రాజకీయ ప్రలోభాలు లేవని చెప్పారు.

సూర్య

మంగళవారం 23 డిసెంబర్ 2025




## క్రీడల్లో రాణించిన విద్యార్థులకు ప్రశంస




**చీపురుపల్లి డిసెంబర్ 22 మేజర్ న్యూస్ :** కేంద్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు మై భారత్ కార్యక్రమంలో భాగంగా భారత ప్రభుత్వ యువజన, క్రీడల మంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన క్రీడా పోటీలలో గెలుపొందిన పట్టణానికి చెందిన గాయత్రీ జూనియర్ కళాశాల విద్యార్థులను విద్యాసంస్థల చైర్మన్ దాసరి శివప్రసాద్ సోమవారం అభినందించారు. కళాశాలకు చెందిన విద్యార్థులు కోకో లో మొదటి స్థానం, పరుగు పందెంలో సిహెచ్ కవిత మొదటి స్థానాన్ని సాధించగా షార్ పుట్‌లో టీ గిరిజ ద్వితీయ స్థానంలో నిలిచారు.

## బుడా చైర్మన్ తెంటును పరామర్శించిన మంత్రి సంధ్యారాణి



**బాడంగి, డిసెంబర్ 22 (మేజర్ న్యూస్) :** బొబ్బిలి బుడా చైర్మన్, మాజీ ఎమ్మెల్యే తెంటు లక్ష్మునాయుడు తల్లి సత్యవతమ్మ ఇటీవల మృతి చెందగా, విషయం తెలుసుకున్న రాష్ట్ర గిరిజన శాఖ మంత్రి గుమ్మడి సంధ్యారాణి సోమవారం ఆయనను పరామర్శించారు. సత్యవతమ్మ చిత్రపటానికి పూల మాల వేసి నివాళులు అర్పించిన మంత్రి, కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలిపారు. గృహిణిగా ఉంటూ మూడు తరాల రాజకీయ నాయకులకు సలహాలు ఇస్తూ ప్రజల పట్ల అనురాగంతో జీవించారని కొనియాడారు. ఈ కార్యక్రమంలో టీడీపీ మండల అధ్యక్షుడు తెంటు రవిబాబు, పీఏసీఎస్ చైర్మన్‌లు ఎల్.సత్యం, మాజీ ఎంపీపీ బొంతు త్రినాధ నాయుడు స్థానిక ప్రజాప్రతినిధులు, కుటుంబ సభ్యులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

## వ్యవసాయ రంగానికి ఊతం

ఏపీ మార్కెఫెడ్ చైర్మన్ కర్రోతు బంగార్రాజు

రాష్ట్ర మంత్రి కొల్లు రవీంద్రతో కలిసి గోదాము నిర్మాణానికి శంకుస్థాపన





**భోగాపురం, డిసెంబర్ 22: మేజర్ న్యూస్ :** వ్యవసాయ రంగానికి ఎంతో ప్రాముఖ్యతను ఇచ్చే ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుని ఎంతైనా కొనియాడాలని ఏపీ మార్కెఫెడ్ చైర్మన్ కర్రోతు బంగార్రాజు అన్నారు. కృష్ణా జిల్లా మచిలీపట్నంలో గల మార్క్‌ఫెడ్ స్థలంలో నూతన గోదాము నిర్మాణానికి శంకుస్థాపన చేపట్టారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర మంత్రి కొల్లు రవీంద్ర ముఖ్య అతిథిగా పాల్గొనగా ఏపీ మార్క్‌ఫెడ్ చైర్మన్, నెల్లిమర్ల టిడిపి ఇంచార్జి కర్రోతు బంగార్రాజు ఆయనతో కలిసి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా రాష్ట్ర మంత్రి శ్రీ కొల్లు రవీంద్ర మాట్లాడుతూ ముఖ్యమంత్రి దిశానిర్దేశంలో రైతుల సంక్షేమానికి ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యం ఇస్తోందని, మార్క్‌ఫెడ్ ద్వారా చేపడుతున్న అభివృద్ధి కార్యక్రమాలు రైతులకు ఎంతో ఉపయోగకరంగా ఉంటాయన్నారు. కర్రోతు బంగార్రాజు మాట్లాడుతూ రైతులకు నాణ్యమైన సేవలు అందించడమే లక్ష్యంగా మార్క్‌ఫెడ్ ద్వారా మౌలిక వసతులను మరింత బలోపేతం చేస్తున్నామని తెలిపారు. నూతన గోదాము నిర్మాణంతో వ్యవసాయ ఉత్పత్తుల నిల్వ సామర్థ్యం పెరిగి, రైతులు తమ పంటలను సురక్షితంగా నిల్వ చేసుకునే అవకాశం కలుగుతుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మార్క్‌ఫెడ్ అధికారులు, ప్రజాప్రతినిధులు, టిడిపి నాయకులు, కార్యకర్తలు మరియు స్థానిక రైతులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## ప్రజా సమస్యల పరిష్కార వేదికకు విశేష స్పందన



**విజయనగరం, డిశంబరు, 22 :** సోమవారం కలెక్టరేట్ ఆడిటోరియంలో సోమవారం నిర్వహించిన ప్రజా సమస్యల పరిష్కార వేదిక (పిజిఆర్ఎస్) కు విశేష స్పందన లభించింది. ఫిర్యాదుదారుల నుంచి 257 వినతులు స్వీకరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ఎస్.రాంసుందర్ రెడ్డి మాట్లాడుతూ ప్రజా సమస్యల పరిష్కార వేదికకు ప్రజల నుండి వచ్చిన వినతులను త్వరితగతిన పరిష్కారించాలని సంబంధిత శాఖల జిల్లా అధికారులను ఆదేశించారు. సోమవారం కలక్టరు ఆడిటోరియంలో నిర్వహించిన ప్రజా సమస్యల పరిష్కార వేదిక (పిజిఆర్ఎస్)లో జిల్లా కలక్టరు, జాయింటు కలక్టరు, జిల్లా రెవెన్యూ అధికారి, స్పెషల్ డిప్యూటి కలక్టర్లు తదితరులు ప్రజల నుండి ఫిర్యాదులు, వినతులను స్వీకరించి వారి సమస్యలను సాదవధానంగా విని, సంబంధింత శాఖాల అధికారులకు వెంటనే ఆదేశాలు జారీ చేశారు. ప్రజల వినతులు పరిష్కారంలో అధికారులు అలసత్వం ప్రదర్శిస్తే సహించేది లేదన్నారు. ఫిర్యాదుదారుల నుండి 257 వినతులు స్వీకరించి, వినతులపై తగు పరిష్కరించేందుకు చర్యలు చేపట్టాలని సంబంధింత శాఖల జిల్లా అధికారులను జిల్లా కలక్టరు ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జాయింటు కలక్టరు సేతు మాధవన్, జిల్లా రెవెన్యూ అదికారి మురళి, స్పెషల్ డిప్యూటి కలెక్టర్లు డి.వెంకటేశ్వర రావు, రాజేశ్వరి, ప్రమీల గాంధీ, బి. శాంతి, కళావతి, సర్వే శాఖ ఎ.డి. ఆర్.విజయకుమార్, కలెక్టరేట్ పరిపాలనాధికారి దేవి ప్రసాద్, సి.పి.ఒ. బాలాజి, జిల్లా పరిషత్ సిఇఒ బి.వి.సత్యనారాయణ, జిల్లా విద్యాశాఖాధికారి మాణిక్యం నాయుడు, వ్యవసాయ శాఖ జెడి, సాంఘిక సంక్షేమ శాఖ డిడి అన్నపూర్ణమ్మ, బి.సి.సంక్షేమ అధికారి జ్యోతిశ్రీ, పంచాయితీరాజ్ ఎస్.ఇ. ఆర్.డబ్ల్యుఎస్ మరియు ఆర్ అండ్ బి ఎస్.ఇ.లు మార్కఫెడ్ మేనేజరు వెంకటేశ్వరరావు, విజయనగరం, ఐ.సిడి.ఎస్. పి.డి. విమలరాణి, డిఆర్ డిఎ పిడి శ్రీనివాస్ పాణి, మైక్రోఇరిగేషన్ పి.డి. లక్ష్మీనారాయణ, జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## మండల పరిషత్ కార్యాలయాన్ని
# చుట్టుముట్టిన తాళ్లపేట గ్రామస్తులు

**- వెంపడం నుంచి తాళ్లపేటకు ప్రత్యేక పంచాయతీ చేయాలంటూ నిరసనలు, నినాదాలు - తాళ్ల పేటలో మానవహారం చేసి నిరసన తెలిపిన గ్రామస్తులు - తాళ్ల పేట నుంచి మండల పరిషత్ కార్యాలయం వరకు ద్విచక్ర వాహనాలు, ఆటోల్లో నిరసన ర్యాలీలు - ఎంపీడీవోను చుట్టుముట్టి గ్రామ సభకు అనుమతించాలంటూ పట్టు - ఉన్నత అధికారులకు నివేదించి గ్రామ సభను పెట్టేందుకు సహకరిస్తామని హామీ ఇవ్వడంతో వెనిదిరిగిన గ్రామస్తులు**





**పూసపాటిరేగ, డిసెంబరు 22, మేజర్ న్యూస్ :** తాళ్లపేటకు వెంపడం నుంచి ప్రత్యేక పంచాయతీ ఏర్పాటు చేసేందుకు అధికారులు అవకాశం కల్పించాలంటూ తాళ్ల పేట గ్రామస్తులు నినాదాలతో హెూరెత్తించారు. తాళ్ల పేట గ్రామంలో తమకు పంచాయతీ కావాలంటూ మానవహారాలతో పాటు ద్విచక్ర వాహనాలు ఆటోలతో గ్రామానికి చెందిన వారంతా మండల పరిషత్ కార్యాలయానికి చేరుకున్న గ్రామస్తులు తీవ్ర నిరసనలతో పాటు ఆగ్రహ జ్వాలలు రగిలించే విధంగా నినాదాలతో హెూరెత్తించారు. అధిక సంఖ్యలో మహిళలు కూడా ప్రత్యేక పంచాయతీగా తాళ్ల పేటను గుర్తించి తమకు అవకాశం కల్పించాలంటూ నినాదాలు చేశారు, పంచాయతీ విభజనకు ప్రభుత్వం అవకాశం కల్పించినప్పటికీ వెంపడం సర్పంచ్ పంచాయతీ విభజనకు అంగీకరించడం లేదని, గ్రామస్తులుమంతా అడిగినప్పటికీ స్పందించడం లేదంటూ తాళ్ల పేట తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇదే విషయమై కలెక్టరేట్లో ఉన్న డిపిఓ ఆఫీస్ కి వెళ్లి నిరసన చేసినప్పటికీ ఉన్నత అధికారుల ఆదేశాలను కిందస్థాయి అధికారులు ఎందుకు పట్టించుకోవడం లేదంటూ ఎంపీడీవో రాధికను చుట్టుముట్టి ప్రశ్నించారు. సమస్త పరిష్కరించేందుకు అధికారులు చర్యలు తీసుకోవాలని, లేకుంటే ఇందుకు పరిష్కరించరో రాతపూర్వకంగా అధికారులు సమాధానం ఇవ్వాలంటూ గ్రామస్తులతో పాటు మహిళలు కూడా ఎంపీడీవో రాధికతో వాగ్వాదానికి దిగారు. దీనితో ఎంపీడీవో కల్పించుకొని సమస్త నా దృష్టికి వచ్చింది కాబట్టి ఉన్నతాధికారులకు నివేదించి సమస్యను పరిష్కరించేలా తన వంతు ప్రయత్నం చేస్తానని, గ్రామ సభకు కూడా నిర్వహించేలా తన వంతు ప్రయత్నం చేస్తానని చెప్పడంతో తాళ్లపేట గ్రామస్తులు శాంతించారు. అయినప్పటికీ కొంతమంది పంచాయతీ కార్యదర్శి సంతోష్ తీరుపై ఆగ్రహావేశాలను వ్యక్తం చేశారు. బాధ్యత గల పంచాయతీ కార్యదర్శి తాళ్ల పేట గ్రామానికి అన్యాయం చేస్తున్నారని, సర్పంచ్ గ్రామ సభను పెట్టేందుకు ముందుకు రానప్పటికీ పంచాయితీ కార్యదర్శి తాళ్ల పేట గ్రామంలో ఉన్న మెంబర్లతో ఎందుకు గ్రామ సభను నిర్వహించడం లేదంటూ పంచాయతీ కార్యదర్శి తీరును తప్పుపట్టారు. పంచాయతీ కార్యదర్శి కూడా లోపాలు ఉన్నందున పూర్తి వివరణ ఇవ్వాలంటూ పట్టుబడిన గ్రామస్తులు, ఒకానొక దశలో పంచాయతీ కార్యదర్శి తీరును తప్పుపడుతూ మండల పరిషత్ కార్యాలయం దద్దరిల్లేల నినాదాలు చేయడంతో పంచాయితీ కార్యదర్శి రాతపూర్వకంగా గ్రామస్తులకు వివరణ ఇచ్చుకోవాల్సి వచ్చింది. దీనితో గ్రామస్తులు అధికార సిబ్బంది హ్యాపీ మేరకు వెను తిరగటంతో సమస్య సద్దుమణిగింది.

# ఘనంగా క్రిస్టమస్ వేడుకలు



**- అందరికీ క్రిస్మస్ శుభాకాంక్షలు - ఒక మంచి భావంతో అందరినీ కలవడమే క్రిస్టమస్ - అందరూ నా కుటుంబం : జిల్లా కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్**

**శ్రీకాకుళం, డిసెంబర్ 22, మేజర్‌న్యూస్:** శ్రీకాకుళం అంతా నా కుటుంబమని జిల్లా కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్ వెల్లడించారు. డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ కళావేదికలో క్రిస్మస్ సంబరాలు-2025 (హైటీ) వేడుకలను సోమవారం నిర్వహించిన కార్యక్రమానికి ఆయనతో పాటు స్థానిక శాసన సభ్యులు గొండు శంకర్, నరసన్నపేట శాసన సభ్యులు బగ్గు రమణమూర్తి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తాను చదువుకున్నది సెయింట్ జోసఫ్ స్కూల్ అని, క్రిస్టమస్ అంటే క్రిస్టమస్ కేరల్స్... ఒక మంచి భావంతో అందరినీ కలవడమే క్రిస్టమస్ అని తెలిపారు.. ఇక్కడి ఏర్పాట్లు చూసి నా చిన్న నాటి దినాలు గుర్తుకు వచ్చినట్లు పేర్కొన్నారు. క్రిస్టియన్ సమస్యలు పట్ల సానుకూలతతో స్పందిస్తూ.. క్రిస్టమస్ దినాలలో ఎలాంటి సమస్యలు లేకుండా తగు చర్యలు చేపడతామన్నారు. మూడు నెలలకు ఒకసారి క్రిస్టియన్ల సమస్యలపై సమావేశం ఏర్పాటు చేస్తామన్నారు. బరియేల్ గ్రౌండ్ సమస్యలు పై ఇప్పటికే ఆర్డిఓ, తహసీల్దార్లుకు ఆదేశాలు జారీ చేసినట్లు చెప్పారు. శ్రీకాకుళం నా కుటుంబమని, మీరంతా నా కుటుంబమని చెప్పారు. కమ్యూనిటీ హాల్ కు మున్సిపల్ కార్పొరేషన్ నిధులు సమకూర్చనున్నట్లు తెలిపారు. క్రిస్టమస్, జనవరి ఫస్ట్ దినాలు బాగా జరుపుకోవాలని, శానిటేషన్ చేయించి తాగునీరు సరఫరాకు చర్యలు చేపడతామన్నారు. చర్చిల వద్ద ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా చర్యలు తీసుకుంటామన్నారు. హేపీ క్రిస్టమస్, మేరీ క్రిస్మస్ చెబుతూ అందరికీ క్రిస్టమస్ శుభాకాంక్షలు తెలిపారు. స్థానిక శాసన సభ్యులు గొండు శంకర్ మాట్లాడుతూ ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా తీసుకొని క్రిస్టమస్ వేడుకలు నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. ప్రభువు దయామయుడు, శాంతి స్వరూపుడని తెలిపారు. స్మశాన వాటికకు లైట్లు ఏర్పాటు చేస్తామన్నారు. కమ్యూనిటీ హాల్ కు కాంపౌండ్ వాల్ నిధులు సమకూరుస్తామన్నారు. క్రిస్టియన్ల సమస్య తీర్చుతామన్నారు. క్రీస్తు ఆశీస్సులు మనందరి పై ఉండాలని కోరుకుంటూ అందరికీ క్రిస్టమస్ శుభాకాంక్షలు తెలిపారు. నరసన్నపేట నియోజకవర్గం శాసన సభ్యులు బగ్గు రమణమూర్తి మాట్లాడుతూ ప్రభువు మన పాపాలను పారద్రోలడానికి తన రక్తం చిందించినట్లు తెలిపారు. ప్రభువు ఆశీస్సులు మనందరి పై ఉండాలన్నారు. పాస్టర్స్ ఫెలోషిప్ రాష్ట్ర జనరల్ సెక్రటరీ బోసుబాబు మాట్లాడుతూ క్రిస్టమస్ దినాలలో క్రిస్టమస్ కేరల్స్ కు వెళ్లిన సమయంలో ఆటంకాలు లేకుండా చూడాలని ప్రజా ప్రతినిధులు, అధికారులను కోరారు. జిల్లాలో క్రిస్టియన్లకు ఉన్న సమస్యలను కలెక్టర్ కు వివరించారు. ట్రైనీ కలెక్టర్ పృథ్వీ రాజ్ కుమార్ మాట్లాడుతూ అందరూ సహోదర భావంతో ఉండాలని కోరారు. ఆర్డీఓ కె. సాయి ప్రత్యూష మాట్లాడుతూ అందరికీ క్రిస్మస్ శుభాకాంక్షలు తెలిపారు. పాస్టర్ విశ్వాసరావు క్రిస్టమస్ గ్రీటింగ్స్ వివరిస్తూ కాంతి, శాంతి, తదితర వాటి గూర్చి వివరిస్తూ ఈ కార్యక్రమం ఏర్పాటు చేసిన రాష్ట్ర ముఖ్యమంత్రికి కృతజ్ఞతలు తెలిపారు. పాస్టర్ పి. కృపానందం మాట్లాడుతూ క్రిస్టమస్ అనగా దేవుని ఆరాధించడమేనన్నారు. యేసు క్రీస్తు రక్తాన్ని ప్రజల కోసం చిందించినట్లు చెప్పారు. డిఎస్విఎస్ కుమార్ మాట్లాడుతూ ప్రభువైన యేసు క్రీస్తు పుట్టుక ప్రపంచమంతటా జరుగుతుందన్నారు. యేసు క్రీస్తును అందరూ ఆరాధిస్తారన్నారు. యేసు ప్రభువు ఈ లోకంలోనికి మనలను కాపాడటానికే వచ్చినట్లు వివరించారు. బిషప్ బాలరాజు మాట్లాడుతూ మంచి చెడులను ఫలం నిచ్చు చెట్టు, క్రీస్తు జననం గూర్చి, యేసు సత్యం, జీవం, మార్గమును, లోకంనకు వెలుగై యున్నట్లు చెప్పారు. పాస్టర్ విజయ్ కుమార్ మాట్లాడుతూ క్రిస్టమస్ అంటే క్రీస్తును ఆరాధించడమన్నారు. పాస్టర్ అరుణ్ కిరణ్ మాట్లాడుతూ దావీదు పట్టణమందు నేడు రక్షకుడు మీ కొరకు పుట్టి యున్నాడనే వాక్యము గూర్చి వివరించారు. ఇదిగో నేను త్వరగా వచ్చుచున్నానని, వాని వాని క్రియలు చొప్పున వానికి జీతం ఉంటుందన్నారు. కేక్ కటింగ్ ప్రార్థన కాలేబు ప్రార్థన అనంతరం జిల్లా కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్, శాసన సభ్యులు గొండు శంకర్, బగ్గు రమణమూర్తి క్రిస్టమస్ కేక్ కటింగ్ చేశారు. పాస్టర్ జోసెఫ్ దానియేలు క్రిస్టమస్ ప్రార్థన చేయగా పాస్టర్ దేవదాసు, తదితరులు మాట్లాడారు. జాకబ్ పాస్టర్ ముగింపు ప్రార్థన, కృపానందం చేశారు. ముందుగా సాంస్కృతిక కార్యక్రమాలు ప్రదర్శన అనంతరం ప్రారంభ ప్రార్థనతో కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ట్రైనీ కలెక్టర్ పృథ్వీ రాజ్ కుమార్, రెవెన్యూ డివిజనల్ అధికారి కె. సాయి ప్రత్యూష, మైనార్టీ సంక్షేమ అధికారి షరీఫ్, తహసీల్దార్ గణపతిరావు, జిల్లాలోని పాస్టర్లు, భక్తులు, తదితరులు పాల్గొన్నారు.




## గ్రీవెన్స్ అర్జీలను సత్వరమే పరిష్కరించాలి

**- ఒకేరోజు 193 వినతులు : జాయింట్ కలెక్టర్ ఫర్మాన్ అహ్మద్ ఖాన్**



**శ్రీకాకుళం, డిసెంబరు 22 మేజర్‌న్యూస్:** ప్రజా ఫిర్యాదుల నమోదు మరియు పరిష్కార వేదిక (పీజీఆర్ఎస్)కు వచ్చే అర్జీలను ప్రాధాన్యత క్రమంలో పరిష్కరించి బాధితులకు న్యాయం చేయాలని జాయింట్ కలెక్టర్ ఫర్మాన్ అహ్మద్ ఖాన్ అధికారులను ఆదేశించారు. సోమవారం జిల్లా పరిషత్ సమావేశ మందిరంలో నిర్వహించిన గ్రీవెన్స్ కార్యక్రమంలో ఆయన పాల్గొని అర్జీదారుల నుండి స్వయంగా వినతులను స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. క్షేత్రస్థాయిలో సమస్యల తీవ్రతను బట్టి అధికారులు స్పందించాలని, గడువులోగా నాణ్యమైన పరిష్కారం చూపాలని స్పష్టం చేశారు. సోమవారం సాయంత్రం 5 గంటల వరకు ఆన్‌లైన్ ద్వారా జిల్లా వ్యాప్తంగా మొత్తం 193 ఫిర్యాదులు నమోదయ్యాయి. ఈ వినతుల్లో అత్యధికంగా సెర్ప్ శాఖకు సంబంధించి 61 అర్జీలు రాగా, రెవెన్యూ శాఖకు 44, పంచాయతీ రాజ్ శాఖకు 15, మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ విభాగంలో 10 వినతులు అందాయి. అలాగే వ్యవసాయం (8), పోలీస్ (5), గ్రామీణాభివృద్ధి (5), పంచాయతీ రాజ్ ఇంజనీరింగ్ (5) శాఖలపై ప్రజలు తమ సమస్యలపై వినతి పత్రాలు అందజేశారు. హౌసింగ్, సర్వే సెటిల్మెంట్స్, ఏపీ టిడ్కో, విద్యుత్ శాఖ, పాఠశాల విద్యాశాఖతో పాటు మొత్తం 30 వివిధ విభాగాలకు చెందిన సమస్యలను అర్జీదారులు జాయింట్ కలెక్టర్ దృష్టికి తీసుకువచ్చారు. ప్రజా సమస్యల పట్ల నిర్లక్ష్యం వహించకుండా, సంబంధిత శాఖాధికారులు ఎప్పటికప్పుడు నివేదికలు సమర్పించాలని ఈ సందర్భంగా జేసీ ఆదేశించారు. డిఆర్ఓ ఎస్ వి లక్ష్మణ మూర్తి, ప్రత్యేక అధికారి వెంకటేశ్వర రావు, డిఆర్‌డిఏపిడి కిరణ్ కుమార్, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ పద్మావతి తదితర జిల్లా అధికారులు పాల్గొన్నారు.

# నేటి గ్లోబల్ గుర్తింపుకి భీజం వేసింది వాజ్ పేయ్

**: కేంద్ర మంత్రి రామ్మోహన్ నాయుడు - భీమవరంలో జరిగిన విగ్రహావిష్కరణ కార్యక్రమంలో పాల్గొన్న రామ్మోహన్ నాయుడు - అశేష జనసందోహం మధ్య ఘనంగా సాగిన రోడ్‌షో.. - వాజ్ పేయ్ గురించి స్ఫూర్తిని కలిగించారంటూ రామ్మోహన్ నాయుడు ప్రసంగానికి కితాబు - వాజ్ పేయ్ కవితలను హిందిలో చదివిన రామ్మోహన్ నాయుడు - వాజ్ పేయ్ లక్ష్యం మోదీ తోనే సాధ్యం - తన తండ్రి ఎర్రంనాయుడు తో వాజ్ పేయ్ మంచి సత్సంబంధాలు - కోటి ఫేక్ సంతకాలు వారివైతే.. వేల కోట్ల మంది ఆప్యాయతలు మావి**

భీమవరం, డిసెంబర్ 22 మేజర్ న్యూస్: పశ్చిమ గోదావరి జిల్లా భీమవరంలో మాజీ ప్రధాన మంత్రి, భారత రత్న, అటల్ బిహారీ వాజ్‌పేయి విగ్రహావిష్కరణ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా కేంద్ర పౌర విమానయాన శాఖామంత్రి కింజరాపు రామ్మోహన్ నాయుడు పాల్గొన్నారు. తొలుత జరిగిన రోడ్ షో కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర అధ్యక్షులు మాధవ్, కేంద్ర మంత్రి శ్రీనివాస వర్మ, రాష్ట్ర మంత్రి సత్యకుమార్ యాదవ్, ఉపసభాపతి రఘురామ కృష్ణం రాజు, ఎమ్మెల్యేలు పితాని సత్యనారాయణ, రాధాకృష్ణ, అంజిబాబు తదితర నాయకులు పాల్గొన్నారు. అనంతరం వాజ్ పేయ్ విగ్రహాన్ని ఆవిష్కరించి.. ఘన నివాళు లు అర్పించారు. ఆయన ఆశయ సాధనకు అందరూ పాటుపడాలని పిలుపునిచ్చారు. ముఖ్య అతిథిగా పాల్గొన్న కేంద్ర మంత్రి రామ్మోహన్ నాయుడు.. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. పట్టణాలకు ఉన్న ఆర్థిక, మౌలిక సదుపాయాల బలం భీమవరం కు ఉన్నా.. పల్లెల్లోని ఆప్యాయతలు ఇక్కడ అనంతమని రామ్మోహన్ నాయుడు పేర్కొన్నారు. అలాంటి నేలలో వాజ్‌పేయి విగ్రహావిష్కరణ కార్యక్రమంలో పాల్గొనే అవకాశం రావడం ఆనందకరమని, పదకొండు సంవత్సరాలుగా అనుకున్న భీమవరం పర్యటన ఈ రోజు సాకారమైందని తెలిపారు. అటల్ బిహారీ వాజ్‌పేయి, నా తండ్రి ఎర్రంనాయుడుల మధ్య ఎప్పటి నుండి మంచి సంబంధాలు ఉన్నాయని గుర్తు చేస్తూ.. ఈ నెల 19వ తేదీన శ్రీకాకుళంలో జరిగిన ఈ తరహా కార్యక్రమానికి పార్లమెంట్ కారణంగా హాజరు కాలేకపోయిన విషయాన్ని రామ్మోహన్ నాయుడు ప్రస్తావించారు. వాజ్‌పేయి గారి జీవిత చరిత్ర ప్రతి భారత పౌరుడికి పాఠ్యాంశమని, నరేంద్ర మోదీ నాయకత్వంలో భారతదేశానికి లభిస్తున్న గ్లోబల్ గుర్తింపుకు పునాది వేశిన దూరదృష్టి నాయకుడు వాజ్‌పేయి అని నివాళులర్పించారు. వాజ్‌పేయి గారు దేశానికి మొట్టమొదటి కాంగ్రెసేతర ప్రధానిగా చరిత్ర సృష్టించడంతో పాటు, 1999లో అన్ని వర్గాలను కలుపుకుంటూ రాజకీయాల్లో కొత్త విప్లవానికి శ్రీకారం చుట్టారని అభిప్రాయపడ్డారు. పదమూడు రోజులపాటు ప్రధానమంత్రిగా అవకాశం లభించినా, ప్రజాస్వామ్య విలువల కోసం పదవికి త్యాగం చేయడానికి కూడ వెనుకాడలేదని చెప్పారు. ఆయన నీతి, విలువలకు కట్టుబడి జరిపిన రాజకీయాలు నేటి తరానికి ఆదర్శంగా నిలవాలని పిలుపునిచ్చారు. దేశ అభివృద్ధి వేగవంతం చేయడానికి వాజ్‌పేయి గారు స్వర్ణ చతుర్భుజ ప్రాజెక్టు, ప్రధాన మంత్రి గ్రామీణ సడక్ యోజన వంటి పథకాల ద్వారా గ్రామాలు-పట్టణాల మధ్య అనుసంధానం పెంచారని, భారతదేశాన్ని అణు శక్తి దేశంగా నిలబెట్టే ధైర్య నిర్ణయాలు తీసుకున్నారని పేర్కొన్నారు. ఉత్తర-తూర్పు ప్రాంతానికి ప్రత్యేక మంత్రిత్వ శాఖ ఏర్పాటు చేసి, గిరిజన ప్రాంతాల అభివృద్ధికి కట్టుబడి పనిచేసిన నాయకుడిగా వాజ్‌పేయి గారి సేవలను వివరించారు. వాజ్‌పేయి-చంద్రబాబు మధ్య బంధం అన్నదమ్ముల మధ్య బంధంలా ఉండేదని, అదే అనుబంధం నేడు ప్రధాని నరేంద్ర మోదీ-ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు మధ్య కొనసాగుతోందని చెప్పారు. గ్రీన్ ఫీల్డ్ విమానాశ్రయాలు, ఐటీ రంగ అభివృద్ధి, జాతీయ రహదారుల విస్తరణ వంటి కీలక సంస్కరణల్లో వాజ్ పేయ్ అప్పట్లో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు తో ఎక్కువగా చర్చించేవారని గుర్తుచేశారు. యర్రంనాయుడు జీవితకథను గుర్తు చేసుకుంటే ఎన్టీఆర్, చంద్రబాబు నాయుడు, వాజ్‌పేయి అనే ముగ్గురు మహనీయుల పేర్లు స్పష్టంగా కనిపిస్తాయని, పార్లమెంటరీ పార్టీ నాయకుడిగా హస్తినలో ఉన్న తమ తండ్రికి వాజ్‌పేయి గారు కల్పించిన సహకారం మరువలేనిదని వ్యాఖ్యానించారు. కూటమి ప్రభుత్వ నిర్మాణ సమయంలో వేర్వేరు పార్టీలను ఇంద్రధనుస్సు రంగుల్లా సమన్వయం చేసి, ప్రతీ భాగస్వామ్యానికి సముచిత గౌరవం ఇచ్చారని తెలిపారు. ఓ కుటుంబంలో ఎన్ని కష్టాలు వచ్చినా కలిసి నడిచే విధంగా.. కూటమి సర్కారు కూడా.. కష్టాలు వచ్చినా దూరం కాకుండా, రాష్ట్ర%–%దేశ



అభివృద్ధిని దృష్టిలో పెట్టుకొని కలిసికట్టుగా నడవాల్సిన అవసరం ఉందన్నారు. గత ఐదేళ్లలో రాష్ట్రంలో అభివృద్ధి చెట్టును పెంచితే, మధ్యలో ఒక కసాయి వచ్చి ఫలాలను నాశనం చేసినప్పటికీ, ఇప్పుడు మళ్లీ గాడిలో పెట్టే కృషి జరుగుతోందని వ్యాఖ్యానించారు. ముప్పై%–%నలభై ఏళ్ల దూరదృష్టితో ముందుకెళ్తున్న చంద్రబాబుకు అందరూ సహకరించాలన్నారు. శ్రీకాకుళం నుండి అనంతపురం వరకు ప్రతీ వ్యక్తి అభివృద్ధి సాధించాలన్న తపనతో ప్రధాని నరేంద్ర మోదీ, సీఎం చంద్రబాబు నాయుడు నిరంతరం కృషి చేస్తున్నారని, పద్దెనిమిది నెలల తర్వాత కూటమి ఆధ్వర్యంలో జరుగుతున్న ఘనమైన కార్యక్రమాలకు ప్రజల చిరునవ్వులు బలమైన మద్దతుగా మారుతున్నాయన్నారు. కోట్ల సంతకాల అబద్ధాలకు ప్రత్యామ్నాయంగా వందల కోట్ల చిరునవ్వులు కూటమి పైన నమ్మకాన్ని చాటుతున్నాయని పేర్కొన్నారు. వాజ్‌పేయి గారి లక్ష్యాలను సంపూర్ణం చేయగల ఏకైక నాయకుడు నరేంద్ర మోదీ అని రామ్మోహన్ నాయుడు విశ్వాసం వ్యక్తం చేశారు. అర్థ శతాబ్దం పాటు దేశ రాజకీయాల్లో కీలకంగా ఉన్న వాజ్‌పేయి గారి సేవలు దేశానికి ఎల్లప్పుడూ స్ఫూర్తి ప్రసాదిస్తాయని చెప్పారు. వాజ్‌పేయి కవిత్వాన్ని ప్రస్తావిస్తూ , "భారత్ ప్రపంచంలో ఒక సాధారణ ప్రాంతం మాత్రమే కాదుబీ ప్రతి నదిలో గంగా ఉంది, ప్రతి కంకరలో శంకరుడు ఉన్నాడు, ప్రతి మట్టిలో 'భారత్ మాతా కి జై' నినాదమే వినిపిస్తుంది" అని అన్నారు. అనంతరం రాష్ట్ర బిజెపి నాయకత్వం నుండి ఉత్సవ జ్ఞాపికను రామ్మోహన్ నాయుడు అందుకున్నారు. ఈ కార్యక్రమంలో కూటమి శ్రేణులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# గీతంలో గణిత శాస్త్ర దినోత్సవం



**విశాఖ ఎడ్యుకేషన్, డిసెంబర్ 22, మేజర్‌న్యూస్:** భారతీయ గణిత శాస్త్ర వేత్త శ్రీనివాస రామానుజం 138వ జయంతి సందర్భంగా జాతీయ గణిత శాస్త్ర దినోత్సవాన్ని గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయం ఇనిస్టిట్యూట్ ఆఫ్ సైన్స్ గణిత శాస్త్ర విభాగం ఆధ్వర్యంలో సోమవారం నిర్వహించారు. కార్యక్రమంలో రామకృష్ణ మిషన్ ఎడ్యుకేషనల్ ఇనిస్టిట్యూట్ (హౌరా) గణిత శాస్త్ర విభాగం డీన్ ప్రొఫెసర్ సుకుమార్ దాస్ అధికారి ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రసంగించారు. రామానుజం గణిత శాస్త్రంలో చేసిన అపార కృషిని ప్రపంచ వ్యాప్తంగా గణితాన్ని సరికొత్త దశలో నిలిపిందని తెలిపారు. కంప్యూటర్ సహా అంతరిక్ష శాస్త్రం వరకు అన్ని రంగాలలోను గణిత శాస్త్రం ప్రాధాన్యత కలిగి ఉందన్నారు. కార్యక్రమంలో గీతం స్కూల్ ఆఫ్ సైన్స్ డీన్ ప్రొఫెసర్ ఎస్. అనంతరామకృష్ణ, గీతం స్కూల ఆఫ్ బిజినెస్ డీన్ ప్రొఫెసర్ రాజా ఫణి పప్పు, గణిత శాస్త్ర విభాగం అధిపతి, సదస్సు కన్వీనర్ డాక్టర్ వి. శిరీష, కోఆర్డినేటర్లు డాక్టర్ ఎమ్.ఎమ్. సందీప్, డాక్టర్ పి.శ్రీహరికృష్ణ తదితరులు పాల్గొన్నారు. జాతీయ గణిత శాస్త్ర దినోత్సవం సందర్భంగా విశాఖ నగరంలోని వివిధ పాఠశాలలు, కళాశాలలకు చెందిన 436 మంది విద్యార్థులు పాల్గొన్నారు. విద్యార్థులకు గణిత శాస్త్రంపై క్విజ్ పోటీలు నిర్వహించి విజేతలకు ముఖ్య అతిథి చేతులు మీదగా నగదు బహుమతులు అందజేశారు.

# జివిఎంసి పీజీఆర్ఎస్ లో 99 వినతులు



**విశాఖపట్నం, డిసెంబర్ 22, మేజర్‌న్యూస్:** రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న "ప్రజా సమస్యల పరిష్కార వేదిక" కార్యక్రమంలో జీవీఎంసీ లో అన్ని విభాగాలకు కలిపి 99 వినతులు వచ్చాయని నగర మేయర్ పీలా శ్రీనివాసరావు పేర్కొన్నారు. సోమవారం ఆయన జివిఎంసి ప్రధాన కార్యాలయం పాత సమావేశ మందిరం లో జివిఎంసి కమిషనర్ కేతన్ గార్గ్ తో కలసి ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా నగర మేయర్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న"ప్రజా సమస్యల పరిష్కార వేదిక" కార్యక్రమానికి జివిఎంసికి సంబంధించి 99 అర్జీలు / ఫిర్యాదులు స్వీకరించడం జరిగిందని తెలిపారు. అందులో ముఖ్యంగా 2వ జోన్ కు 13, 3వ జోన్ కు 21, 4వ జోన్ కు 12, 5వ జోన్ కు 06, 6వ జోనుకు 10, 8వ జోన్ కు 11, జివిఎంసి ప్రధాన కార్యాలయానికి 26 ఫిర్యాదులు అందాయని తెలిపారు. అలాగే జివిఎంసి అడ్మినిస్ట్రేషన్ , అకౌంట్సు విభాగమునకు 09, రెవెన్యూ విభాగమునకు 12, ప్రజారోగ్య విభాగమునకు 03, పట్టణ ప్రణాళిక విభాగమునకు 42, ఇంజినీరింగు విభాగమునకు 22, మొక్కల విభాగమునకు 01, యుసిడి విభాగమునకు 07 కలిపి మొత్తంగా 99 ఫిర్యాదులు వచ్చాయని తెలిపారు. అనంతరం కమిషనరు మాట్లాడుతూ ఫిర్యాదులకు సంబంధించిన విభాగాధిపతులు ప్రజలు పెట్టుకున్న అర్జీలను/ఫిర్యాదులను అదే రోజు వెంటనే పరిశీలిస్తూ, సంబంధిత ఫిర్యాదు దారులతో సంప్రదించి నిర్ణీత సమయంలో పరిష్కరించాలని, వచ్చిన అర్జీలపై అధికారులు వెంటనే స్పందించి కార్యాచరణ అదే రోజు చేపట్టాలని, ప్రతివారం అదే ఫిర్యాదులు తిరిగి ప్రజలు సమర్పించకుండా ఆయా సమస్యలను నిర్ణీత సమయం లో పరిష్కరించాలని జివిఎంసి అధికారులను, జోనల్ కమీషనర్లను కమిషనర్ ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ప్రధాన ఇంజనీర్ సత్యనారాయణ రాజు, అదనపు కమిషనర్లు డి.వి.రమణమూర్తి, ఎస్.ఎస్.వర్మ, ప్రధాన వైద్యాధికారి డాక్టర్ ఇ.ఎన్.వి నరేష్ కుమార్, సిసిపి ఏ.ప్రభాకర రావు, డిసిఆర్ ఎస్.శ్రీనివాసరావు, డిడిహెచ్ ఎమ్.దామోదరరావు, ఎగ్జామినర్ ఆఫ్ అకౌంట్స్ సి. వాసుదేవ రెడ్డి, స్పోర్ట్స్ డైరెక్టర్ ఇ.ఎ.రాజు, , పర్యవేక్షక ఇంజనీర్లు, సిపి, డిసిపి లు, ఏసిపి లు, కార్యనిర్వాహక ఇంజనీర్లు, రీజనల్ ఫైర్ ఆఫీసర్ కృపావరం,ఎస్టేట్ ఆఫీసర్ పి.సన్యాసినాయుడు, బయాలజిస్ట్, తదితరులు పాల్గొన్నారు.

# 8వ జోన్‌లో ఈ నెల 27న బహిరంగ వేలం

**– జోనల్ కమిషనర్ హెచ్. శంకర్రావ**



**విశాఖపట్నం, డిసెంబరు 22, మేజర్‌న్యూస్:** మహ విశాఖపట్నం నగర పాలక సంస్థ 8వ జోన్ (వేపగుంట) పరిధిలో గల డి.యస్.యన్ (కొత్త) వాణిజ్య సముదాయము, చినముషిడివాడలో ఉన్న 8వ నెంబరు షాపు రూములకు ఈ నెల 27న ఉదయం 11 గంటలకు బహిరంగ వేలం నిర్వహించనున్నట్లు 8వ జోనల్ కమిషనర్ హెచ్.శంకరరావు సోమవారం ఒక ప్రకటనలో తెలియపారు. 8వ జోన్ (వేపగుంట) పరిధిలో గల డి.యస్.యన్ (కొత్త) వాణిజ్య సముదాయము, చినముషిడివాడ నందలి 8వ నెంబరు షాపు రూములకు 3 సంవత్సరముల కాలమునకు గుత్తలకు ఇచ్చుటకు గాను ఆ రోజు ఉదయం 11 గంటలకు జీవీఎంసీ జోన్–8 వేపగుంట కార్యాలయంలో బహిరంగ వేలం నిర్వహించబడునని, ఆసక్తి గల పాటదారులు పూర్తి వివరాలకు 8వ జోనల్ కమిషనర్ కార్యాలయం లోని పని వేళలో పర్యవేక్షకులను సంప్రదించగలరని జోనల్ కమిషనర్ తెలియజేశారు.

# ఏ యూ మహిళల, పురుషుల టెన్నిస్ జట్టు ఎంపిక

**– డైరెక్టర్ ఆచార్య ఎన్. విజయమోహన్**



**విశాఖ ఎడ్యుకేషన్, డిసెంబర్ 22, మేజర్‌న్యూస్:** ఆంధ్రాయూనివర్శిటీ మహిళల, పురుషుల టెన్నిస్ జట్టు ఎంపిక జరిగింది. ఈ సందర్భంగా ఏ యూ డైరెక్టర్ ఆఫ్ ఫిజికల్ ఎడ్యుకేషన్ ఆచార్య ఎన్. విజయమోహన్ క్రీడాకారులకు అభినందనలు తెలిపారు. ఏయూ ఇంటర్ యూనివర్శిటీ క్రీడాకారులకు పలు సూచనలు ఇచ్చారు. సౌత్ ఇండియా ఇంటర్ యూనివర్శిటీ టెన్నిస్ పోటీలు డిసెంబర్ 25 నుంచి 29 బెంగళూరు జైన్ యూనివర్సిటీ లో ఈ టెన్నిస్ పోటీలు జరుగు తయాన్నారు. ఏ యూ డిపార్ట్మెంట్ ఆఫ్ ఫిజికల్ ఎడ్యుకేషన్ హెడ్ ప్రొఫెసర్ ఏ. పల్లవి మాట్లాడుతూ గత ఏడాది మహిళా టెన్నిస్ జట్టు ప్రతి భ సాదించిందని తెలిపారు. రెండు టెన్నిస్ జట్టు లు ఈ నెల 23 న వెళ్ళ నున్నాయని తెలిపారు. ఈ కార్యక్రమం లో కోచ్ లు, కెప్టెన్ లు పాలుగొన్నారు.

# మహాత్మా గాంధీ జాతీయగ్రామీణ ఉపాధ హామీ ఫీల్డ్ అసిస్టెంట్ల ఉద్యోగ భద్రతకు కొరకు వినతి



**ఆనందపురం, డిసెంబర్ 22, మేజర్‌న్యూస్:** జి.వి.యం.సి.లో విలీనమైన పంచాయతీలలో పనిచేస్తున్న మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం ఫీల్డ్ అసిస్టెంట్లకు ఉద్యోగ భద్రత కల్పించాలని వారు కోరారు. విశాఖపట్నం జిల్లాలోని నాలుగు మండలాలను గ్రేటర్ విశాఖ మున్సిపల్ కార్పొరేషన్ ( జీవీఎంసీ)లో విలీనం చేయడానికి ప్రభుత్వం ప్రతిపాదనలు చేసిన నేపథ్యంలో, గ్రామీణ ఉపాధి హామీ పథకానికి సంబంధించిన పనులు నిలిచిపోవచ్చని, దాంతో తమ ఉద్యోగాలు భంగం కలిగే ప్రమాదం ఉందని ఫీల్డ్ అసిస్టెంట్లు ఆందోళన వ్యక్తం చేశారు. తాము 2008 సంవత్సరం నుండి గ్రామీణ ప్రాంతాల్లో ఫీల్డ్ అసిస్టెంట్లుగా విధులు నిర్వర్తిస్తూ, ప్రభుత్వ పథకాల అమలులో కీలక పాత్ర పోషిస్తున్నామని వారు తెలిపారు. జి.వి.యం.సిలో విలీనమైనప్పటికీ, తమ విద్యార్హతలు, అనుభవాన్ని పరిగణలోకి తీసుకొని జీవీఎంసీలోనే ప్రత్యామ్నాయ ఉద్యోగాలు కల్పిస్తూ ఉద్యోగ భద్రతను కల్పించాలని కోరారు. ఈ విషయమై భీమిలి నియోజకవర్గ శాసనసభ్యులు గంటా శ్రీనివాసరావు దృష్టికి తమ సమస్యలను తీసుకెళ్లినట్లు ఫీల్డ్ అసిస్టెంట్లు తెలిపారు. తమ కుటుంబాల జీవనాధారం అయిన ఉద్యోగాలను కాపాడాలని ప్రభుత్వాన్ని వారు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం మండల పార్టీ అధ్యక్షులు తాట్రాజు అప్పారావు, తర్లు వాడ సర్పంచ్ బి ఆర్ బి నాయుడు, మండలంలో ఉన్న ఫీల్డ్ అసిస్టెంట్లు వినతి పత్రం అందజేశారు.

# భీమిలి లో అసాంఘిక కార్యకలాపాలు నిర్వహిస్తే క్షమించేది లేదు

**– భీమిలి సర్కిల్ ఇన్స్పెక్టర్ తిరుమల రావు**





**పద్మనాభం, డిసెంబర్ 22, మేజర్‌న్యూస్:** భీమిలి పోలీస్ స్టేషన్ పరిధిలో అసాంఘిక కార్యకలాపాలను నిర్వహిస్తే ఉపేక్షించేది లేదని భీమునిపట్నం సర్కిల్ ఇన్స్పెక్టర్ తిరుమల రావు తెలిపారు. ఆదివారం మంగామారిపేట లో ఉన్న ఒక ప్రైవేట్ ఖాళీ స్థలంలో టెంట్లు వేసుకుని కొంతమంది వ్యక్తులు పిక్నిక్ ను ఏర్పాటు చేసుకున్నారని, కానీ అక్కడ పిక్నిక్ నిర్వహించినట్లు గాని, బహిరంగంగా జూదం ఆడినట్లు గానీ తన దృష్టికి రాలేదని చెప్పారు. ఆదివారం విశాఖపట్నంలో అంతర్జాతీయ మహిళా టి20 క్రికెట్ మ్యాచ్ నిర్వహణలో భాగంగా తనతో పాటు ఇద్దరూ సబ్ ఇన్స్పెక్టర్ లకు, 20 మంది పోలీస్ కానిస్టేబుల్ కు విధులు వేసినట్లు పేర్కొన్నారు. ఇదే అదునుగా చూసుకొని కొంతమంది వ్యక్తులు మంగమారిపేటలో బహిరంగజ జూదం ఆడినట్లు తెలిపారు. ఎంతో విశిష్టత కలిగిన భీమిలి ప్రాంతానికి చెడ్డ పేరు తెచ్చే విధంగా ఎటువంటి అసాంఘిక కార్యకలాపాలను నిర్వహించిన, ఎంతటి స్థాయి వ్యక్తులనైనా క్షమించేది లేదని చెప్పారు. సముద్ర తీర ప్రాంతంలో ఉన్నటువంటి భీమిలి పర్యాటక ప్రాంతంగా అభివృద్ధి చెందుతున్న తరుణంలో, భీమిలి అభివృద్ధికి అడ్డుకట్ట వేసేటటువంటి ఎటువంటి అసాంఘిక కార్యకలాపాల నిర్వహణను క్షమించనని ఒక ప్రకటనలో తెలిపారు. మరీ ముఖ్యంగా మంగమారిపేటలో బహిరంగంగా పేకాట ఆడినటువంటి వ్యక్తులపై తగు చర్యలు తీసుకోవాలని సిపి శంఖబ్రత భాగ్చి సోమవారం తనకు ఆదేశాలు జారీ చేసినట్లు తెలిపారు. మంగమారిపేటలో బహిరంగంగా పేకాట ఆడిన వ్యక్తులపై విచారణ జరిపి, తగుచర్యలు తీసుకుంటామని తెలిపారు.




## అర్జీదారుల సమస్యలపై అధికారులు నిర్లక్ష్యం వహించరాదు

**- క్షేత్ర స్థాయిలో అధికారులు పర్యటించి అర్జీలు పరిష్కరించాలి - సమర్పించిన ఫిర్యాదుల సమాచారం కోసం 1100 కాల్ చేసి తెలుసుకోవాలి - పి జిఆర్.ఎస్.కు 344 అర్జీలు - జిల్లా కలెక్టర్ విజయ క్రిష్ణన్**



**అనకాపల్లి ప్రతినిధి, డిసెంబర్ 22, మేజర్‌న్యూస్:** తమ సమస్యలు పరిష్కారం అవుతాయని ఎంతో ఆశతో పి జి ఆర్ ఎస్ కార్యక్రమానికి వచ్చే అర్జీదారుల సమస్యలను సంబంధిత అధికారులు వ్యక్తిగతంగా క్షేత్ర స్థాయిలో పర్యటించి అర్జీదారులు సంతృప్తి చెందేలా అర్జీలను పరిష్కరించాలని వివిధ శాఖల జిల్లా అధికారులను కలెక్టర్ విజయ క్రిష్ణన్ ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో నిర్వహించిన పి.జి.అర్.ఎస్. కార్యక్రమంలో కలెక్టర్, డి.అర్వో., వై.సత్యన్నారాయణ రావు లు ప్రజల నుండి అర్జీలు స్వీకరించారు. అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ ప్రజల నుండి తీసుకున్న అర్జీల గురించి వెంటనే సంబంధిత అదికారులను వివరాలు అడిగి తెలుసుకొని, వాటి పరిష్కారానికి సత్వరమె చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. అర్జీదారుల సమస్యలపై నిర్లక్ష్యం వహించరాదు అధికారులకు సూచించారు. అనంతరం పరిస్కారం కాని అర్జీల పై సమీక్ష నిర్వహిస్తూ ప్రజల నుండి వచ్చిన అర్జీలను నిర్ణిత సమయంలో పరిష్కరించాలని ఆమె తెలిపారు. ప్రజలు అందజేసిన ధరఖాస్తుల పరిష్కారానికి అర్జీదారులతో నేరుగా మాట్లాడాలన్నారు. పరిష్కరించిన వినతులను ధరఖాస్తుదారునికి తెలియజేయాలని, పరిష్కారం కాని అర్జీల గూర్చి వారికి అందుకుగల కారణాలు వివరంగా తెలియజేయడం ద్వారా అర్జీలు రీ ఓపెన్ కాకుండా నివారించవచ్చని తెలిపారు. పి జి ఆర్ ఎస్ అర్జీలు జిల్లా అధికారి లాగిన్ లో ఉంటే జిల్లా అధికారి మండల అధికారి లాగిన్ లో ఉంటే మండల అధికారి నేరుగా క్షేత్ర స్థాయి పర్యటనకు వెళ్లి, ప్రజల సమస్యలను క్షేత్ర స్థాయిలోనే పరిష్కరించాలని అధికారులను సూచించారు. ప్రతి శాఖ అధికారి వారి శాఖకు సంబంధించిన అర్జీల పరిష్కార పరిస్థితిని ప్రతిరోజు పర్యవేక్షణ చేసి నిర్ణిత సమయంలో చర్యలు తీసుకోవాలన్నారు, సమర్పించిన అర్జీల సమాచారం కోసం అర్జీదారులు తమ అర్జీల సమాచారం కోసం 1 1 0 0 కాల్ చేసి తెలుసుకోవచ్చని కలెక్టర్ అర్జీదారులకు సూచించారు. ఈ రోజు కలెక్టరేట్ లో నిర్వహించిన పి.జి.అర్.ఎస్ లో 344 అర్జీలు స్వీకరించడం జరిగిందని కలెక్టర్ పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో పి జి ఆర్ ఎస్ జిల్లా సమన్వయ అధికారి ఎస్ సుబ్బలక్ష్మి, సి. పి. ఓ. జి.రామారావు, మెప్మా, డిఆర్‌డిఎ, ఐసిడిఎస్, గృహనిర్మాణ పథక సంచాలకులు కె సరోజినీ, శచి దేవి, సూర్య లక్ష్మి శ్రీనివాస్, డి ఈ ఓ జి. 1అప్పారావు నాయుడు, జిల్లా ఎక్సయిజ్ అధికారి వి.సుదీర్, ఇతర జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## ప్రతి ఇంటికి ఒక పారిశ్రామికవేత్తను తయారు చేయడమే ప్రభుత్వ లక్ష్యం

**- డిజిటల్ లక్ష్మి ప్రారంభోత్సవంలో కౌన్సిలర్ చింతకాయల పద్మావతి**




**నర్సీపట్నం, డిసెంబర్ 22, మేజర్‌న్యూస్:** నర్సీపట్నం లో ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన 'వన్ ఫ్యామిలీ - వన్ ఎంటర్ప్రెన్యూర్' (ఒక కుటుంబం - ఒక పారిశ్రామికవేత్త) విధానంలో భాగంగా మహిళలను ఆర్థికంగా బలోపేతం చేస్తున్నామని స్పీకర్ చింతకాయల అయ్యన్నపాత్రుడు సతీమణి, కౌన్సిలర్ చింతకాయల పద్మావతి పేర్కొన్నారు. సోమవారం నర్సీపట్నం పురపాలక సంఘం పరిధిలోని జోగినాథపాలెంలో నూతనంగా ఏర్పాటు చేసిన 'డిజిటల్ లక్ష్మి' (సీఎస్సీ) కేంద్రాన్ని ఆమె చేతుల మీదుగా ప్రారంభించారు. స్థానిక లబ్ధిదారురాలు పైలా వెంకటలక్ష్మి ఆధ్వర్యంలో ఈ కేంద్రాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా పద్మావతి మాట్లాడుతూ. స్వయం సహాయక సంఘాల్లో ఉండి, డిగ్రీ పూర్తి చేసిన మహిళలను ఎంపిక చేసి ప్రభుత్వం వారిని పారిశ్రామికవేత్తలుగా తీర్చిదిద్దుతోందన్నారు. ఇందులో భాగంగా లబ్ధిదారులకు రూ. 3 లక్షల బ్యాంకు రుణం మంజూరు చేయడంతో పాటు, మెప్మా ఆధ్వర్యంలో కంటైనర్, కంప్యూటర్ మరియు ఇతర సాంకేతిక పరికరాలను అందిస్తున్నట్లు తెలిపారు. ఈ డిజిటల్ లక్ష్మి కేంద్రం ద్వారా ప్రజలకు ఒకే చోట 36 రకాల సేవలు అందుబాటులో ఉంటాయని ఆమె వివరించారు. ముఖ్యంగా కరెంటు బిల్లుల చెల్లింపు, మొబైల్ రీఛార్జ్, బస్, రైలు మరియు విమాన టికెట్ల బుకింగ్, పోస్టల్ సేవలు, బ్యాంకింగ్ సేవలు, ఇన్సూరెన్స్ మరియు ఆధార్ సంబంధిత సేవలు సులభంగా పొందవచ్చని తెలిపారు. ప్రజలందరూ ఈ సేవలను వినియోగించుకోవాలని కోరారు. పర్యావరణ పరిరక్షణలో భాగంగా ప్లాస్టిక్ వాడకాన్ని పూర్తిగా నిర్మూలించాలని పద్మావతి పిలుపునిచ్చారు. డిజిటల్ లక్ష్మి సెంటర్ వద్దకు వచ్చే వారు ప్లాస్టిక్ కవర్లు గానీ, ఇతర ప్లాస్టిక్ వస్తువులు గానీ తీసుకురాకుండా చూడాలని నిర్వాహకులకు సూచించారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ యార్డ్ చైర్మన్ గవిరెడ్డి రమణ, వైస్ చైర్మన్ కన్నం నాయుడు, స్థానిక కౌన్సిలర్ వరహాలమ్మ, సత్తిబాబు, ఇంచార్జి బాబులు, రెడ్డి రాజు బాబు, ఇతర డిజిటల్ లక్ష్మీలు, ఆర్పీలు మరియు మెప్మా సిబ్బంది పాల్గొన్నారు.

## ఉపాధి హామీ పథకం 2005 చట్టాన్ని కొనసాగించాలి

**- ఏపీ వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు వెంకన్న డిమాండ్**



**దేవరాపల్లి, డిసెంబరు 22, మేజర్‌న్యూస్:** మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టం స్ఫూర్తిని దెబ్బతీసే విధంగా కేంద్ర ప్రభుత్వం వ్యవహరిస్తు, మహాత్మా గాంధీ పేరును తొలగించి జీ రామ్ జీ అనే పేరు చేర్చే నిర్ణయాన్ని ఉపసంహ రించుకోవాలని, 2005 ఉపాధి హామీ చట్టాన్ని కొనసాగించాలని ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి డి. వెంకన్న డిమాండ్ చేశారు. సోమవారం దేవరాపల్లిలో కూలీలతో కలిసి నిరసన కార్యక్రమం చేపట్టారు. అనంతరం ఆయన మాట్లాడారు. కేంద్రంలో బిజెపి అధికారంలోకి వచ్చినప్పటి నుండి ఉపాధి హామీ చట్టాన్ని ఎలాగైనా నిర్వీర్యం చేయాలని తీవ్ర ప్రయత్నం చేస్తుందని తెలిపారు. ఉపాధి హామీ చట్టాన్ని రద్దు చేయడమే పనిగా పెట్టుకుని ప్రతి బడ్జెట్ లో నిధుల కొరత పెడుతుందని తెలిపారు. నేడు ఏకంగా మహాత్మా గాంధీ పేరును తొలగించి జీ రామ్ జీ అని పేరు చేర్చి మతం రంగు పులిమే ప్రయత్నం చేస్తుందని అగ్రహం వ్యక్తం చేశారు. 2005 చట్టం ప్రకారం వ్యవసాయ పనులు లేని రోజుల్లో ఏడాదిలో వంద రోజులు ఎప్పుడైనా పని పొందే హక్కు ఉందని ప్రస్తుతం నేడు అది లేకుండా పోతుందని వారు ఆందోళన వ్యక్తం చేశారు. గతంలో 90 శాతం నిధులు కేంద్రం 10 శాతం నిధులు రాష్ట్రం భరించేదని ప్రస్తుత మార్పు వల్ల 60 శాతం నిధులు కేంద్ర ప్రభుత్వం 40 శాతం నిధులు రాష్ట్ర ప్రభుత్వం భరించేలా మార్పు చేశారని దీనివల్ల 2800 కోట్ల రూపాయలు రాష్ట్రం మీద భారం పడుతుందని వారు తెలిపారు.125 రోజులకు పని పెంచినట్లు కేంద్రం చెబుతున్న అందుకు తగిన నిధులను కేటాయించలేదని తెలిపారు. గ్రామీణ పేదలకు వలసల నివారణకు వారి ఆర్థిక పరిస్థితి మెరుగు పడటం కోసం ఎంతగానో ఉపయోగ పడిన ఈ చట్టాన్ని బిజెపి ప్రభుత్వం ఉద్దేశ పూర్వకంగానే నిర్వీర్యం చేస్తుందని అందులో భాగంగానే పేరు మార్పుతో పాటు అనేక వ్యతిరేక మార్పులను తెచ్చిందని వారు దుయ్యబట్టారు. వెంటనే కేంద్ర ప్రభుత్వం తన నిర్ణయాన్ని ఉప సంహరించుకోవాలని లేని పక్షంలో మరింత పోరాటాలు ఉధృతం చేస్తామని వారు స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో బి. నాగేశ్వరరావు, డి.శంకర్రావు, మామిడి దేముడు, బి.గణేష్, పి.శ్రీరాములు, కె. రాము, బి. వెంకటరమణ పాల్గొన్నారు.

## కొండుపాలెంలో రియాల్టర్ బరితెగింపు

**- రూ.కోటి విలువ గల అర ఎకరా గోర్జు ఆక్రమణ**
**- రైతుల రహదారి గోర్జు లేక అవస్థలు**
**- దర్జాగా కప్పి లేఅవుట్ నిర్మాణం... అమ్మకాలు...**
**- రికవరీ చేయాలంటూ జిల్లా కలెక్టరుకు ఫిర్యాదు**





**అనకాపల్లి, డిసెంబర్ 22, మేజర్‌న్యూస్:** మండలంలోని కొండుపాలెం గ్రామంలో ఒక రియాల్టర్ బరితెగించి రూ.కోటి విలువ గల రైతుల రహదారి గోర్జును ఆక్రమించి దర్జాగా లేఅవుట్ నిర్మించి అమ్మేస్తున్నాడు. దీంతో తమ గోర్జును రికవరీ చేయాలంటూ స్థానిక రైతులు సోమవారం ప్రజా సమస్యల పరిష్కార వేదిక (పీజీఆర్ఎస్)లో జిల్లా కలెక్టరుకు ఫిర్యాదు చేశారు. వివరాల్లోకి వెళితే... కొండుపాలెం గ్రామ రెవెన్యూ పరిధిలోని సర్వే నంబరు 55 లోని సబ్ డివిజన్ 31లో గల 0.58 ఎకరాల రైతు రహదారి గోర్జు ఉంది. ఇటీవల ఒక రియాల్టర్ సర్వే నంబరు 50, 55 లలో కొన్ని సబ్ డివిజన్లను కొనుగోలు చేసి ఓ లే అవుట్ నిర్మించారు. అయితే నిర్మించిన లే అవుట్లో అర ఎకరా పై చిలుకు రైతు రహదారి గోర్జు ఉందని, దానిని పూర్తిగా కప్పివేసి లే అవుట్ నిర్మించారని ఫలితంగా సమీప రైతులకు రహదారి లేకుండా పోయిందని వాపోయారు. రెవెన్యూ అధికారులు స్పందించి ఆక్రమించేసిన గోర్జును రికవరీ చేసి రైతులకు రహదారి వెసులుబాటు కల్పించాలని జిల్లా కలెక్టరుకు ఇచ్చిన ఫిర్యాదులో సాలాపు పైడిరాజు తదితర రైతులు పేర్కొన్నారు.




## ఘనంగా జాతీయ గణిత దినోత్సవ వేడుకలు



**పాలకొండ, మేజర్ న్యూస్ :** వీరఘట్టం మండలం పివిఆర్ పురంలో ఘనంగా జాతీయ గణిత దినోత్సవ వేడుకలు నిర్వహించారు ఈ కార్యక్రమంలో విద్యార్థులకు మ్యాథ్స్ క్విజ్ ఎస్సే రైటింగ్ డిబేట్ కాంపిటీషన్స్ నిర్వహించి విద్యార్థులకు మెరిట్ సర్టిఫికెట్లు బహుమతులు ప్రధానం చేశారు. తదుపరి గణిత శాస్త్రవేత్త శ్రీనివాస రామానుజన్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళ్లు అర్పించారు. తదుపరి పాఠశాల గణిత ఉపాధ్యాయుని జె. పద్మావతి కి సన్మాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయుడు మారడన సంపత్ కుమార్, ఉపాధ్యాయులు లక్ష్మి, సరస్వతమ్మ, పద్మావతి, జనార్ధన్రావు, సురేష్‌లు పాల్గొన్నారు.

## ఉపాధి హామీ పథకాన్ని నీరు దార్చొద్దు.....!



**పార్వతీపురం, డిసెంబర్ 22, మేజర్ న్యూస్ :** మహాత్మా గాంధీజీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకాన్ని మీరు కార్చే ప్రయత్నం ఎన్డీఏ ప్రభుత్వం చేస్తుందని ఇది ప్రజా వ్యతిరేక చర్య అని పార్వతిపురం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ బత్తిన మోహన్ రావు పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జాతిపిత మహాత్మా గాంధీజీని అవమానించే చర్యలు మానుకోవాలని కోరారు. పేద ప్రజలు బ్రతకటానికి, వలసల నివారణ చర్యగా చేపట్టిన జాతీయ ఉపాధి హామీ పథకం నిర్వీర్యం చేయడానికే నిధులు తగ్గించి పేరు మార్చే పన్నాగం చేశారని ఇది ఎంత మాత్రమూ ప్రజలు పేదలు సహించరని తెలిపారు పార్వతీపురం నియోజకవర్గం హెడ్ క్వార్టర్స్ లో సోమవారం ప్రకటన విడుదల చేశారు ఈ కార్యక్రమంలో పార్వతీపురం మండలాధ్యక్షులు తీల్ల గౌరీ శంకర్రావు, సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు చొక్కాపు వెంకటరమణ, పట్ల సింగు రవికుమార్, సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, ప్రజా సంఘ ఉద్యమకారులు పాలక రంజిత్ , నియోజకవర్గ ఓబిసి అధ్యక్షులు సిరసపల్లి శ్రీనివాసరావు, సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు కోలాకిరణ్ తదితరులు పాల్గొని ప్రకటన విడుదల చేశారు.

## గ్రంథాలయ సంస్థ చైర్మన్‌కు అభినందనలు తెలిపిన సంస్థ కార్యదర్శి



**గరుగుబిల్లి, డిసెంబర్ 22, మేజర్ న్యూస్ :** ఉమ్మడి విజయనగరం జిల్లా గ్రంథాలయ సంస్థ నూతన చైర్మన్‌గా నియమితులైన డొంకాడ రామకృష్ణ కు జిల్లా గ్రంథాలయ సంస్థ కార్యదర్శి బోనెల లక్ష్మి, ఆంధ్రప్రదేశ్ గ్రంథాలయ పరిషత్ సభ్యులు రౌతు రామ్మూర్తి తదితరులు అభినందనలు తెలియ జేశారు. ఈమేరకు సోమవారం జియ్యమ్మవలస మండలం కుదమ గ్రామంలో సోమవారం జిల్లా గ్రంథా లయ సంస్థ కార్యదర్శి బోనెల లక్ష్మి, ఆంధ్రప్రదేశ్ గ్రంథాలయ పరిషత్ సభ్యులు రైతు రామ్మూర్తి, ఉమ్మడి విజయనగరం జిల్లా గ్రంథాలయ ఉద్యోగుల సంఘం అధ్యక్షులు కె శ్రీనివాస్, కార్యదర్శి శ్రీధర్, మరియు విజయనగరం జిల్లా గ్రంథాలయ ఉద్యోగుల పింఛన్ దారుల సంఘం అధ్యక్షులు బి రామభద్రరాజు తదితరులు నూతనంగా జిల్లా గ్రంథాల య సంస్థ చైర్మన్ గా నియమితులైన డొంకాడ రామకృష్ణను మర్యాదపూ ర్వకంగా కలిసిన అనంతరం పుష్ప గుచ్చాలు అందజేసి అభినందనలు తెలియజేశారు. అదే విధంగా ఉమ్మడి విజయనగరం జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ గా నియమితులైన డొంకాడ రామకృష్ణకు గ్రంథాలయ సంస్థ ఉద్యోగులు శాలువ కప్పి ఘనంగా సన్మానించారు. ఈకార్య క్రమంలో విజయనగం జిల్లా గ్రంథా లయ ఉద్యోగుల సంఘం సభ్యులు కె మహేశ్వరరావు, కె. ఉదయ భాస్కర రావు, గరుగుబిల్లి శాఖా గ్రంథాలయం నిర్వాహకులు నల్ల మధుసూదన రావు, గణపతి, ఆర్ దుర్గాప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# సమస్యల పరిష్కారంలో అధికారుల తీరు మారాలి

**– ప్రజల్లో సంతృప్తి స్థాయి పెరగాలి – పీజీఆర్ఎస్ కు అందిన 185 వినతులు**

**– జిల్లా కలెక్టర్ డా.ఎన్.ప్రభాకరరెడ్డి**





**పార్వతీపురం, డిసెంబర్ 22 : మేజర్ న్యూస్ :** ప్రజా సమస్యలను పరిష్కారం చేయడంలో అధికారుల తీరు మారాలని జిల్లా కలెక్టర్ డా. ఎన్.ప్రభాకరరెడ్డి పేర్కొన్నారు. నవంబర్ మాసంలో అర్జీల పరిష్కారంలో రాష్ట్రస్థాయిలో జిల్లా ప్రథమంగా నిలిచిందని, అదే స్ఫూర్తితో ముందుకు వెళ్లాలని సూచించారు. మీరు చేసే పరిష్కారం పట్ల ప్రజల్లో సంతృప్తి స్థాయి పెరగాలని ఆ దిశగా అధికారులు వినూత్న రీతిలో కృషి చేయాలని కలెక్టర్ స్పష్టం చేశారు. సోమవారం ప్రజా సమస్యల పరిష్కార వేదిక ( పీజీఆర్ఎస్ ) కార్యక్రమం జిల్లా కలెక్టర్ అధ్యక్షతన కలెక్టర్ కార్యాలయ సమావేశ మందిరంలో జరిగింది. ఈ కార్యక్రమంలో వివిధ ప్రాంతాల నుంచి విచ్చేసిన 185 మంది ప్రజల నుంచి కలెక్టర్ వినతులను స్వీకరించి, సమస్యలను సావధానంగా విన్నారు. ఈ సందర్బంగా కలెక్టర్ మాట్లాడుతూ ఒకే సమస్యపై ఫిర్యాదులు పునరావృతం కాకుండా చూడాలని, ముఖ్యంగా రీ ఓపెన్ అవుతున్న అర్జీలపై ప్రత్యేక దృష్టి సారించాలని తెలిపారు. ప్రజల నుంచి వచ్చే వినతులకు నాణ్యమైన రీతిలో పరిష్కారం చూపాలని అన్నారు. ప్రతీ అధికారి సమస్యలపై ప్రత్యేక శ్రద్ధ వహించి తగిన చర్యలు చేపట్టాలని ఆదేశించారు.

రెవిన్యూ సమస్యలు వివరాలు ఇలా ఉన్నాయి....

పార్వతీపురం మండలం పులిగుమ్మికి చెందిన టి.కమల సాగు చేసుకుంటున్న భూమికి అడంగల్, 1బి పట్టాదారు పాస్ పుస్తకం ఇప్పించాలని కోరారు. మక్కువ మండలం చప్పబుచ్చమ్మపేట గ్రామ రెవెన్యూ పరిధిలోని 183- 7 సర్వే నెం.లో 1.44 విస్తీర్ణం భూమి ఉందని, 25 సం.లుగా సాగు చేసుకుంటున్న భూమికి అడంగల్ మంజూరు చేయాలని చప్ప రాజేశ్వరమ్మ అర్జీ సమర్పించారు.

సాధారణ వినతులు ఇలా...లిచోళ్లపదం గ్రామ శివాలయం నుండి నీలటిరేవు వరకు గ్రావెల్ రోడ్డు సౌకర్యం కల్పించాలని కురుపాం మండలం చోళ్లపదం గ్రామానికి చెందిన కె.వెంకట రావు అర్జీ అందజేశారు. సాలూరు మండలం మొనంగికి నూతన పంచాయతీ ఏర్పాటు చేయాలని సీదరపు కొంబులు, గ్రామస్తులు కోరారు. ఈ కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ సి.యశ్వంత్ కుమార్ రెడ్డి, సబ్ కలెక్టర్లు ఆర్.వైశాలి, పవార్ స్వప్నిల్ జగన్నాథ్, డీఆర్ఓ కె.హేమలత, ఎస్డీసీలు పి.ధర్మచంద్రారెడ్డి, ఎస్.దిలీప్ చక్రవర్తి వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

# పలు వ్యవసాయ పద్ధతులతో పలు లాభాలు

**– రీజనల్ తిమోటిక్ లీడ్ కె.ప్రకాష్ – ప్రకృతి వ్యవసాయ ప్రబంధకులు శ్రావణ్ కుమార్ నాయుడు**

**గరుగుబిల్లి,డిసెంబర్ 22, మేజర్ న్యూస్ :** ఏకపంట విధానానికి స్వస్తి పలికి రైతులు తమకు ఉన్న పూర్తి స్థాయి విస్తీర్ణంలో పలు పంటలు వేసుకోవడం వలన మొక్కలలో జీవ వైవిధ్యం పెంపొందించడం జరుగుతుందని రీజనల్ తిమోటిక్ లీడ్ కె.ప్రకాష్ అన్నారు. మండల పరిధిలోని సంతోషపురం గ్రామంలో సీతంపేట మండలం భామిని మండలం పాలకొండ మండలాలకు చెందిన ప్రకృతి వ్యవసాయ కార్యకర్తలకు మరియు సీనియర్ సిఆర్‌పిల శిక్షణలో బాగంగా ఫీల్డ్‌లో రైతు జి స్వామినాయుడు వేసిన రబీ డ్రై షోయింగ్‌లో బాగంగా ప్రధాన పంట మినుము తదితర పంటలను క్షేత్రస్థాయిలో పరిశీలించారు. అదే విధంగా రైతు పాటించే పద్ధతులు,ఆదాయ వ్యయా లు గురించి చర్చించారు. ఈసంద ర్భంగా రీజనల్ తిమోటిక్ లీడ్ ప్రకాష్ మాట్లాడుతూ ఏక పంట విధానానికి స్వస్తి పలికి రైతులందరూ కూడా తమకున్న పూర్తి స్థాయి విస్తీర్ణంలో పలు పంటలు వేసుకోవాలన్నారు. జిల్లా ప్రకృతి వ్యవసాయ ప్రబంధ కులు ఎం.శ్రావణ్ కుమార్ నాయుడు మాట్లాడుతూ జీవవైవిధ్యం గూర్చి యాజమాన్య పద్ధతులు గూర్చి నే లలస్వభావం గూర్చి పలు రకాల పంటలు సాగు చేయటం ద్వారా పురుగులు, తెగుళ్ళను తట్టుకునే సామర్థ్యం కలిగి ఉండడంతో పాటు నిరంతర పంటలు నిరంతర ఆదా యం పొందడం జరుగుతుందని అప్పుడే రైతులు ఆర్థిక అభివృద్ధి సాధించడం జరుగుతుందన్నారు. ఇందుకు కార్యకర్తలు రైతులకు అందుబాటులో ఉండి తగు సూచ నలు, సలహాలు ఎల్లవేళలా ఇవ్వడం వలన తక్కువ ఖర్చుతో అధిక దిగు బడులు సాధించడం



జరుగుతుంద న్నారు. స్టేట్ రిసోర్స్ పర్సన్ పి.దేవుళ్ళు మాట్లాడుతూ పార్వతీపురం మన్యం జిల్లాలో బయో గ్రామాలు గా మార్చటానికి ఎక్కువ అవకాశాలు ఉన్నాయన్నారు. కార్య కర్తలు అందరూ బయో గ్రామా లుగా మార్చటానికి రైతులకు అందుబాటులో ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో డిపిఎంయు సిబ్బంది, మాస్టర్ ట్రైనర్ గొళ్ళు అన్నపూర్ణ, ప్రకృతి వ్యవసాయ సిబ్బంది పాల్గొన్నారు.

## ఘనంగా ముగిసిన మత్సకార యువత క్రికెట్ టోర్నమెంట్

**– డిప్యూటీ ఇన్స్పెక్టర్ జనరల్ ఆఫ్ పోలీస్ గోపీనాథ్ శెట్టి**



**ఆరిలోవ, డిసెంబర్ 22, మేజర్‌న్యూస్:** విశాఖపట్నం కైలాసగిరి గ్రౌండ్ నందు, గత నాలుగు రోజుల నుండి కోస్టల్ సెక్యూరిటీ పోలీస్, విశాఖపట్నం పోర్ట్ ట్రస్ట్ ఆధ్వర్యంలో మత్స్యకార యువత క్రికెట్ టోర్నమెంట్ నిర్వహించారు. ఈ వేడుకలో ముఖ్య అతిధి గా విశాఖపట్నం రేంజ్ డిప్యూటీ ఇన్స్పెక్టర్ జనరల్ ఆఫ్ పోలీస్ గోపీనాథ్ జెట్టి పాల్గొని, వారి చేతుల మీదుగా సోమవారం ఫైనల్ మ్యాచ్ ఉప్పాడ, మంగమారి పేట గ్రామాల మధ్య ఫైనల్ పోరు హోరా హోరీగా సాగగా, అందులో ఉప్పాడ ఘన విజయం సాధించింది .మంగమారిపేట రన్నర్ గా నిలిచారు. ఇందులో ఫస్ట్ ప్రైజ్ ఉప్పాడ టీమ్, సెకండ్ ప్రైజ్ మంగమారిపేట టీమ్, థర్డ్ ప్రైజ్ కాపుల డిబ్బల పాలెం టీమ్ గెలుచుకున్నారు . పై ముగ్గురికి ట్రోఫీలు, క్రికెట్ కిట్లు అందజేశారు . ఈ టోర్నమెంట్ నందు 16 జట్లు పాల్గొనగా, ప్రతి జట్టుకి శ్రీ గౌరవ డిఐజి చేతుల మీదుగా క్రికెట్ కిట్లు అందజేశారు. ఈ కార్యక్రమంలో డిఐజి మాట్లాడుతూ, తీర ప్రాంత భద్రత మరియు తీర ప్రాంత పోలీసులకు మత్స్యకారులకు మధ్య సమన్వయము అవగాహన కల్పించుటకు ఈ క్రికెట్ టోర్నమెంటు ఎంతగానో ఉపయోగపడుతుంది. ఇదేవిధంగా భవిష్యత్తులో కూడా తీర ప్రాంత మత్స్యకారులతో అనేక కార్యక్రమాలు నిర్వహించాలని కోస్టల్ సెక్యూరిటీ పోలీస్ కి డిఐజి ఆదేశాలు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ ఎస్పీ జి బి ఆర్ మధుసూదన్ రావు, పోర్టు ఎస్ హెచ్ ఓ ఎస్ .రమేష్, రిషికొండ ఎస్ హెచ్ ఓ. బి శ్రీనివాసరావు, కోస్టల్ ఎస్ హెచ్ ఓ లు, ఎస్సై లు పాల్గొన్నారు.

## ఉమ్రా యాత్ర కు వెళుతున్న వారిని (గుల్ ఫోషి) సత్కరించిన కె వి బాబా



**అక్కయ్యపాలెం, డిసెంబర్ 22, మేజర్‌న్యూస్:** మర్రిపాలెం ఎక్స్ సర్వీస్ మెన్ కాలని కి చెందిన ఏడుగురు ముస్లిం లు మక్కా, మదీన దర్శించుకునేందుకు ఈ నెల 24 వ తేది బుధవారం ఉమ్రా కు వెళ్ళనున్నారు. ఈ మేరకు ఉమ్రా కు వెళ్ళనున్న అల్ హాజీ ఖాదర్ బాబా, జనాబ్ మొహమ్మద్ జిక్రియ, అబ్దుల్ ఖాదర్ జీలాని, మదీన వలి, సైదా బేగం, షకీన బీబీ, సుభాన్ బీబీ లను విశాఖపట్నం మాజీ వక్ఫ్ బోర్డ్ చైర్మన్, స్టేట్ వై ఎస్ ఆర్ కాంగ్రెస్ పార్టీ మైనార్టీ సెల్ జెనరల్ సెక్రటరీ కే వి బాబా వారిని శాలువా వేసి, పుష్పగుచ్చాలు ఇచ్చి(గుల్ ఫోషి) సత్కరించారు. ఈ సందర్బంగా కే వి బాబా మాట్లాడుతు ప్రతి ముస్లిం జీవితంలో ఒక్క సారి ఐనా హజ్ చేయాలన్నది విధి అని, కానీ కొంతమంది ఆ భాగ్యం లభించదని,హజ్ చేస్తే అప్పుడే పుట్టిన శిశువు ఎంత పవిత్రంగా ఉంటుందో, అంత పవిత్రంగా మనిషి మారుతాడన్నది విశ్వాసమని అన్నారు. హజ్ చేసిన వ్యక్తి గతంలో చేసిన పాపాలన్నిటినుండి విముక్తి లభిస్తుందన్నది నానుడని కాబట్టి హజ్ ఆచరించడం ద్వారా పరిపూర్ణమైన ముస్లిం లుగా మారుతారన్నది ముస్లిం ల విశ్వాసం అని అన్నారు. హజ్ చేయలేని వారు కనీసం ఉమ్రా యాత్ర లో భాగంగా మక్కా, మదీనా మునవర్ లను దర్శించుకుని అల్లాహ్ ను ప్రార్థించాలని ఉమ్రా యాత్ర కు వెళుతున్న వారిని కోరారు. పవిత్ర ఉమ్రా యాత్ర విజయవంతం కావాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమం లో హాజీ అదం, సుభానల్లా, మదీన వలి, ఎస్ కె భాష, దౌలత్ హుసేన్, ఎం డి అర్కం, సిలారస, గౌసియా బీబీ, లియాఖత్ భాను, జానీ తదితరులు పాల్గొన్నారు.

## ఏయు బీఈడీ కాలేజీలో ఘనంగా జాతీయ గణిత దినోత్సవం



**విశాఖ ఎడ్యుకేషన్, డిసెంబర్ 22, మేజర్‌న్యూస్:** ప్రపంచ గణిత మేధావి, శ్రీనివాస రామానుజన్ జయంతి సందర్భంగా విశాఖపట్నంలో గల ఆంధ్ర విశ్వవిద్యాలయం ఐఏఎస్ఇ బీఈడీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ నగరాజుకుమారి ఆధ్వర్యంలో సోమవారం జాతీయ గణిత దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ముందుగా శ్రీనివాస రామానుజన్ చిత్రపటానికి పూలమాలలు వేసి శ్రీనివాస రామానుజన్ చేసిన సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఐఏఎస్ఈ(బిఈడి కళాశాల) పూర్వ ఆచార్యులు, ఏయు ఇంజనీరింగ్ కాలేజ్ ప్రొఫెసర్ డాక్టర్ పాల్ డగ్లస్ హాజరై మాట్లాడుతూ"లెక్కలు ప్రతి మనిషి జీవితానికి అవసరమని ఆ దిశగా ప్రతి వారిలో గణితం పట్ల అవగాహన కల్పించే విధంగా విద్యార్థులు తమ పరిశోధనలలో కృషి చేయాలి అన్నారు. "శ్రీనివాస రామానుజన్" ను ఆదర్శంగా తీసుకుని విద్యార్థులు గణితంలో మరింతగా రాణించే విధంగా కృషి చేయాలని సూచిస్తూ శ్రీనివాస రామానుజన్ గణిత సిద్ధాంతాలు, జీవిత విశేషాలు గురించి పాల్ డగ్లష్ వివరించారు. ఆంధ్ర విశ్వ కళాపరిషత్ ఐఏఎస్ఈ (బిఈడి) కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ నగరాజుకుమారి మాట్లాడుతూ కుటుంబం వ్యవహారాలతో పాటు నేటి సమాజంలో గణితము ప్రాముఖ్యత ఎంతో అవసరమన్నారు. శాస్త్ర సాంకేతిక రంగాల్లో వచ్చిన మార్పులు కనుగుణంగా విద్యార్థులు గణితం పై మరింత పట్టు సాధించి సమాజాభివృద్ధికి మంచి గణిత విజ్ఞాన వేత్తలుగా తయారు కావడానికి సాధన చేయాలని సూచించారు. నేటి పోటీ ప్రపంచంలో సాంకేతికను అంది పుచ్చుకోవడానికి విద్యార్థులకు గణితం నిత్యజీవితంలో ఎంతో అవసరమని ఆదిశగా సమాజ అభివృద్ధికి విద్యార్థులు గణిత పరిశోధనలు చేస్తూ దేశ ప్రగతికి బాటలు వేసే దిశగా నడవాలని డాక్టర్ నగరాజుకుమారి పిలుపునిచ్చారు. మ్యాథ్స్ డే సందర్భంగా బిఈడి కళాశాల విద్యార్థులకు పజిల్స్,క్విజ్ పోటీలు నిర్వహించి విజేతలకు బహుమతులు కూడా ప్రధానం చేశారు. ఈ కార్యక్రమం లో కళాశాల అధ్యాపకులు , విద్యార్థులు పాల్గొన్నారు.యు బీఈడీ కాలేజీలో ఘనంగా జాతీయ గణిత దినోత్సవం.. విశాఖపట్నం(ఆంధ్ర యూనివర్సిటీ) డిసెంబర్ 22.. ప్రపంచ గణిత మేధావి, శ్రీనివాస రామానుజన్ జయంతి సందర్భంగా విశాఖపట్నంలో గల ఆంధ్ర విశ్వవిద్యాలయం ఐఏఎస్ఇ బీఈడీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ నగరాజుకుమారి ఆధ్వర్యంలో సోమవారం జాతీయ గణిత దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ముందుగా శ్రీనివాస రామానుజన్ చిత్రపటానికి పూలమాలలు వేసి శ్రీనివాస రామానుజన్ చేసిన సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఐఏఎస్ఈ(బిఈడి కళాశాల) పూర్వ ఆచార్యులు, ఏయు ఇంజనీరింగ్ కాలేజ్ ప్రొఫెసర్ డాక్టర్ పాల్ డగ్లస్ హాజరై మాట్లాడుతూ"లెక్కలు ప్రతి మనిషి జీవితానికి అవసరమని ఆ దిశగా ప్రతి వారిలో గణితం పట్ల అవగాహన కల్పించే విధంగా విద్యార్థులు తమ పరిశోధనలలో కృషి చేయాలి అన్నారు. "శ్రీనివాస రామానుజన్" ను ఆదర్శంగా తీసుకుని విద్యార్థులు గణితంలో మరింతగా రాణించే విధంగా కృషి చేయాలని సూచిస్తూ శ్రీనివాస రామానుజన్ గణిత సిద్ధాంతాలు, జీవిత విశేషాలు గురించి పాల్ డగ్లష్ వివరించారు. ఆంధ్ర విశ్వ కళాపరిషత్ ఐఏఎస్ఈ (బిఈడి) కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ నగరాజుకుమారి మాట్లాడుతూ కుటుంబం వ్యవహారాలతో పాటు నేటి సమాజంలో గణితము ప్రాముఖ్యత ఎంతో అవసరమన్నారు. శాస్త్ర సాంకేతిక రంగాల్లో వచ్చిన మార్పులు కనుగుణంగా విద్యార్థులు గణితం పై మరింత పట్టు సాధించి సమాజాభివృద్ధికి మంచి గణిత విజ్ఞాన వేత్తలుగా తయారు కావడానికి సాధన చేయాలని సూచించారు. నేటి పోటీ ప్రపంచంలో సాంకేతికను అంది పుచ్చుకోవడానికి విద్యార్థులకు గణితం నిత్యజీవితంలో ఎంతో అవసరమని ఆదిశగా సమాజ అభివృద్ధికి విద్యార్థులు గణిత పరిశోధనలు చేస్తూ దేశ ప్రగతికి బాటలు వేసే దిశగా నడవాలని డాక్టర్ నగరాజుకుమారి పిలుపునిచ్చారు. మ్యాథ్స్ డే సందర్భంగా బిఈడి కళాశాల విద్యార్థులకు పజిల్స్,క్విజ్ పోటీలు నిర్వహించి విజేతలకు బహుమతులు కూడా ప్రధానం చేశారు. ఈ కార్యక్రమం లో కళాశాల అధ్యాపకులు , విద్యార్థులు పాల్గొన్నారు.

## గీతం విద్యార్థుల వారసత్వ నడక



**విశాఖ ఎడ్యుకేషన్, డిసెంబర్ 22, మేజర్‌న్యూస్:** విద్యార్థులకు వారసత్వ సంపద మరియు ప్రాచీన కట్టడాల చారిత్రక నేపద్యంపై అవగాహన కలిగించడానికి గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయం స్కూల్ ఆఫ్ హ్యూమానిటీస్ అండ్ సోషల్ సైన్సెస్ లోని చరిత్ర విభాగం మరియు ఇంటాచ్ విశాఖపట్నం శాఖ సంయుక్తంగా సోమవారం విశాఖపట్నం పాత పట్టణం (వన్టేన్) ప్రాంతంలో ప్రత్యేక కార్యక్రమంగా వారసత్వ నడకను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వన్టైన్ ప్రాంతంలోని నగర వీధులను ఒక ఓపెన్ క్లాస్‌రీమ్ మార్చి దైనందిన జీవితంలోనే చరిత్ర ఎలా జీవించి ఉందో విద్యార్థులకు పరిచయం చేశారు. విశాఖపట్నం త్రిటౌన్ లెర్వెల్ వాక్ అనే శీర్షికతో నిర్వహించిన కార్యక్రమంలో గీతం విశ్వవిద్యాలయం విద్యార్థులతో పాటు విశాఖ వాలీ స్కూల్, టింపనీ సీనియర్ సెకండరీ స్కూల్, ఢిల్లీ పబ్లిక్ ఇంటర్నేషనల్ స్కూల్లకు చెందిన విద్యార్థులు మరియు ఉపాధ్యాయలు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ వారసత్వ నడకలో భాగంగా టౌన్ హాల్ (1901–1904) సెయింట్ జాన్స్ చర్చ్ (1844), క్వీన్ మేరీస్ స్కూల్ భవనం, సెయింట్ అలోయియస్ ఆంగ్లో ఇండియన్ హైస్కూల్ (1847), పాత లైట్ హౌస్ (1903), అలాగే జయపూర్ మహరాజుల సముద్రతీర గిరిష్మ నివాసమైన ప్రసిద్ధ హవా మహల్ వంటి ముఖ్యమైన వారసత్వ కట్టడాలు సందర్శించారు. ప్రతి ప్రదేశంలో చర్చల ద్వారా విద్యార్థులకు వలస పాలన కాలపు నగర ప్రణాళిక, సముద్ర చరిత్ర, పౌర పరిపాలన, రాజాశ్రయం వంటి అంశాలతో పాటు నగర చారిత్రక అభివృద్దిని ఎలా ప్రభావితం అయిందో వివరించారు. మహరాణిపేటలో ఉన్న పాత మున్సిపల్ కార్యాలయం భవనం వద్ద (ప్రస్తుతం ఆ భవనం ఆంధ్రప్రదేశ్ హ్యూమన్ రిసోర్స్ డెవలప్మెంట్ ఇనిస్టిట్యూట్ (ఏపిహెచ్ఐర్డ) ప్రాంతీయ కేంద్రం, విశాఖపట్నంగా పనిచేస్తోంది) ఏపిహెచ్ఐర్ట్ అధికారులు విద్యార్థులతో మాట్లాడి, పునరుద్దరించబడిన ఈ వారసత్వ భవనం చారిత్రప్రాముఖ్యత దాని పునర్వినియోగం (అడాప్టివ్ రియూజ్), అలాగే పరిపాలనా శిక్షణ మరియు సామర్థ్య అభివృద్దిలో సంస్థ పాత్ర గురించి వివరించారు. అదేవిధంగా హెరీమిల్డన్ మెమోరియల్ మాసానిక్ టెంపుల్, విశాఖపట్నం అయిన 19వ శతాభ్దానికి చెందిన మాసానిక్ భవనం చారిత్రక ప్రాధాన్యతను మరియు నగర సామాజిక చరిత్రలో దాని స్ధానాన్ని విద్యార్థులకు వివరించారు. ఈ వారసత్వ నడకలో ముఖ్య ఆకర్షణగా హవా మహల్ వద్ద జరిగిన పరస్పర చర్చ నిలిచింది. జయపూర్ రాజమాత మయాంక్ కుమారి దేవి విద్యార్థులు, గీతం అధ్యాపకులతో మమేకమై జయపూర్ రాజవంశ పరంపర మహల్ చరిత్ర, దాని సంస్కృతిక శిల్పాకళా ప్రాధాన్యతను గురించి తన అభిప్రాయాలను పంచుకున్నారు.

## చలి కాగుతున్న వృద్ధురాలు చీరకు నిప్పు తీవ్రగాయాలు



**రావికమతం, డిసెంబర్ 22, మేజర్‌న్యూస్:** మండలంలో మేడివాడ పంచాయతీ అప్పలంపాలెం గ్రామానికి చెందిన వృద్ధురాలుకు చీరకు నిప్పు అంటుకొని తీవ్ర గాయాలు అయ్యాయి. గ్రామానికి చెందిన పాచిల చిలకమ్మా (60) సోమవారం సాయంత్రం చలి నుంచి రక్షణకు మంట వేసుకొని కాగుతున్న నేపథ్యంలో ప్రమాదవశాత్తు ఆమె చీరకు నిప్పు అంటుకోవడంతో భయంతో పెట్టిన కేకలు కు సమీపంలో గ్రామస్తులు మండల ఆర్పి ఆటోలో రావికమతం పిహెచ్సికి తరలించారు. గాయాలు తీవ్రంగా ఉండడంతో 108 ద్వారా ఎన్టీఆర్ ఆసుపత్రికి తరలించారు. ఈమె పరిస్థితి విషమంగా ఉందని కుటుంబ సభ్యులు తెలిపారు. విశాఖ కేజిహెచ్ తరలించాలని వైద్యులు సూచించారు.

# పద్మనాభం పోలీస్ స్టేషన్ లో సిపి ఆకస్మిక తనిఖీ

- క్రైమ్ రికార్డులను క్షుణ్ణంగా పరిశీలించిన సిపి
- సామయ్య వలస గ్రామంలో జరిగిన దొంగతనాలపై ప్రత్యేకంగా రివ్యూ
- పద్మనాభంలో ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ ఏర్పాటు?





**పద్మనాభం, డిసెంబర్ 22, మేజర్‌న్యూస్:** పద్మనాభం పోలీస్ స్టేషన్ ను సోమవారం సిపి శంఖబ్రత భాగ్చి ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ తనిఖీలో భాగంగా క్రైమ్ కు సంబంధించిన రికార్డులను క్షుణ్ణంగా పరిశీలించారు. క్రైమ్ లో ఉన్న ప్రతి కేసుకు సంబంధించిన ఫైల్ ను క్షుణ్ణంగా పరిశీలించారు. మరీ ముఖ్యంగా పద్మనాభం మండలం పాండ్రంగి పంచాయతీ పరిధిలో గల సామయ్య వలస గ్రామానికి సంబంధించిన క్రైమ్ ఫైల్స్ ను విస్తృతంగా తనిఖీ చేశారు. 2024, 2025 సంవత్సరాలకు సంబంధించి సామయ్యవలస గ్రామంలో ఎక్కువగా దొంగతనాలు జరగడంతో సామయ్యవలస గ్రామ ప్రజలు హడలెత్తిపోయిన విషయం తెలిసినదే. సామయ్యవలస గ్రామంలో జరిగినటువంటి దొంగతనాలకు సంబంధించిన ఒక్క కేసును కూడా పద్మనాభం పోలీసులు చేదించలేకపోయారు. దీనివలన సామయ్యవలస గ్రామంలో ఉన్నటువంటి కొంతమంది బాధితులు ప్రజా సమస్యల పరిష్కార వేదిక (పిజిఆర్ఎస్) లో సిపి కి ఫిర్యాదు చేశారు. అందుచేతన సిపి సామయ్యవలస గ్రామానికి సంబంధించిన క్రైమ్ ఫైల్స్ ను క్షుణ్ణంగా పరిశీలించి, వీలైనంత త్వరగా దొంగతనాలకు సంబంధించిన కేసులను చేదించి, బాధితులకు న్యాయం చేయాలని క్రైమ్ అధికారులను ఆదేశించారు. ఎక్కడా రాజీ పడకుండా అన్ని క్రైమ్ కేసులపై ప్రత్యేకంగా దృష్టి పెట్టి, త్వరత గతిన కేసులను చేదించాలని అధికారులను ఆదేశించారు. అంతేకాకుండా పద్మనాభం పోలీస్ స్టేషన్ చుట్టూ ఉన్న పరిసరాలను పరిశీలించారు. స్టేషన్లో ఉన్న మరుగుదొడ్లు మరింత శుభ్రంగా నిర్వహించాలని సూచించారు. అనంతరం పోలీస్ స్టేషన్ కు ఆనుకొని శిథిలావస్థలో ఉన్న క్వార్టర్స్ ను పరిశీలించారు. వీలైనంత త్వరలో శిథిలావస్థలో ఉన్న క్వార్టర్స్ ను తొలగించి, నూతన పోలీస్ స్టేషన్ భవనం, నూతన క్వార్టర్స్ నిర్మాణానికి ఆలోచన చేశారు. అంతేకాకుండా పద్మనాభంలో కూడా ట్రాఫిక్ ఎక్కువగా ఉండటం చేత భవిష్యత్తులో ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ నిర్మాణం చేపట్టడానికి కూడా తగు చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. అనంతరం అధికారులు, సిబ్బంది విధులు నిర్వహణకు సమీక్షించి, సిబ్బందికి ఏమైనా సమస్యలు ఉన్నాయని అడిగి తెలుసుకున్నారు. పోలీస్ స్టేషన్ కు ఫిర్యాదు చేయడానికి వచ్చిన ప్రతి ఒక్కరికి న్యాయం జరిగేలా చూడాలని అధికారులను ఆదేశించారు. ఈ తనిఖీలో సిపి తో పాటు క్రైమ్ డిసిపి కె లతా మాధురి, క్రైమ్ సర్కిల్ ఇన్స్పెక్టర్ ఎస్ఎస్ ప్రకాష్, క్రైమ్ సబ్ ఇన్స్పెక్టర్ జి వెంకట్రావు, సిబ్బంది పాల్గొన్నారు.

# సమస్యల పరిష్కార వేదికకు 120 ఫిర్యాదులు..

- సోమవారం పోలీసు ప్రజా సమస్యల పరిష్కార వేదిక కు 120 ఫిర్యాదులు
- సమస్యలను స్వయంగా విన్న సీపీ శంఖబత్రబాగ్చి
- స్టేషన్ అధికారుల కు సీపీ స్పష్టమైన ఆదేశాలు
- పిజిఆర్ఎస్ లో వచ్చిన ఫిర్యాదుల పై నిర్లక్ష్యం వద్దు
- సమస్యలతో వచ్చిన బాధితులకు తక్షణమే పరిష్కరించండి
- ఫ్రెండ్లీ పోలీసింగ్ ఉండాలి : సీపీ డాక్టర్ శంఖభ్రత బాగ్చీ






విశాఖ క్రైం : డిసెంబర్ 22 మేజర్ న్యూస్: సమస్యల తో వచ్చిన ఫిర్యాదుదారుల ఫిర్యాదు తక్షణమే పరిష్కరించాలని పోలీసు కమిషనర్ డాక్టర్.శంఖబ్రత భాగ్చి పోలీసు అధికారులకు స్పష్టమైన ఆదేశాలు జారీచేశారు.సిపి డాక్టర్.శంఖబ్రత భాగ్చి ఆధ్వర్యంలో ప్రతీ సోమవారం జరిగే ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమం నగర పోలీస్ కాన్ఫరెన్స్ ఈ సోమవారం హాల్లో నిర్వహించారు.ప్రజా సమస్యల పరిష్కార వేదికకు 120 ఫిర్యాదులు రావడం జరిగింది. ఈ సందర్భంగా సీపీ మాట్లాడుతూ ప్రజా ఫిర్యాదుల పరిష్కారంలో అలసత్వం వద్దని అధికారులకు స్పష్టమైన ఆదేశాలను జారీ చేశారు. సంబంధిత పోలీసు అధికారులు ఈ సమస్యలను వెంటనే పరిష్కరించాలని సూచించారు. బాధితుల కు పరిస్కారం దొరికేల చర్యలు తీసుకోవాలి ఈ ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమంలో నగర పోలీసు కమిషనర్ సమక్షంలో నగర సబ్-డివిజన్ ఏ.సి.పి లు, పోలీస్ స్టేషన్ ఇన్స్పెక్టర్ లు, ఎస్సైలు వీడియో కాన్ఫరెన్స్ ద్వారా పాల్గొని, ఫిర్యాదులు స్వీకరించారు.ఈ ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమానికి 120 మంది ఫిర్యాదుదారులు వచ్చి తమ తమ సమస్యలను రిపోర్టులు ద్వారా పోలీసు ఉన్నతాధికారులకు అందజేసారు. పోలీసు ఉన్నతాధికారులు ఫిర్యాదులను పరిశీలించి ఫిర్యాదిదారులతో స్వయముగా మాట్లాడి, వారి వారి సమస్యలను తెలుసుకొని, సంబంధిత పోలీసు అధికారులతో తక్షణమే వీడియో కాన్ఫరెన్స్ ద్వారా మాట్లాడి, సమస్యకు సంబంధించి, చట్టపరంగా తగిన చర్యలు తీసుకోవాలని, ఫిర్యాదిదారుల సమస్యలను త్వరితగతిన పరిష్కరించవలసినదిగా ఆదేశాలు ఇచ్చారు. ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమంలో ఫిర్యాదుదారులు ఇచ్చిన ఫిర్యాదులలో కుటుంబ కలహాలు, భూ వివాదాలు, భార్య భర్తల గొడవలు, మోసానికి సంబంధించినవి అలాగే సివిల్ కేసుల విషయం సంబంధించిన ఫిర్యాదులు ఉన్నాయి.

# పెందుర్తి పోలీసు స్టేషన్ ను సందర్శించిన డీసీపీ..2

: సీఐ పనితీరు పై డీసీపీ హర్షం





**పెందుర్తి, డిసెంబర్22, మేజర్‌న్యూస్:** పెందుర్తి పోలీస్ స్టేషన్ లో డిప్యూటీ కమిషనర్ ఆఫ్ పోలీస్ డిసిపి - 2 మెరీ ప్రశాంతి సంవత్సరాపు కేసుల పురోగతి పై తనిఖీలు చేపట్టారు.అలాగే డీసీపీ పెందుర్తి పోలీస్ స్టేషన్ పరిసర ప్రాంతాలను, అలాగే స్టేషన్‌లో నిర్వహిస్తున్న వివిధ రికార్డులు, ఫైల్స్ మరియు విధి నిర్వహణ తీరును పరిశీలించారు. స్టేషన్‌లో అన్ని రికార్డులను సక్రమంగా నిర్వహిస్తూ, సమర్ధవంతంగా విధులు నిర్వహిస్తున్నందుకు పెందుర్తి ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ కె.వి సతీష్ కుమార్ ను ఆమె అభినందించారు. అదేవిధంగా,గంజాయి సంబంధిత కేసుల విషయంలో మరింత అప్రమత్తంగా వ్యవహరించాలని, గంజాయి రవాణా చేయుట, కలిగి ఉండుట మరియు సేవించుటకు పాల్పడే నిందితులపై చట్టప్రకారం కఠినమైన చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులకు తగు సూచనలు ఇచ్చారు. నిషేధిత మత్తు పదార్థాల నిర్మూలనకు పోలీస్ శాఖ కట్టుబడి ఉందని, ప్రజల భద్రతే లక్ష్యంగా కఠిన చర్యలు కొనసాగించాలని డీసీపీ -2 ఈ సందర్భంగా స్పష్టం చేశారు.వెస్ట్ సబ్ డివిజన్ ఏసిపి ఏవి పృథ్వి తేజ ఈ ఇన్స్పెక్షన్ లో సమయంలో పెందుర్తి పోలీస్ స్టేషన్ ఉండి డిసిపి కి అన్ని విషయాలు వివరంగా వెల్లడించారు.

# సీజన్ సందర్భంగా గణనీయమైన వృద్ధి సాధించిన ఫ్లిప్‌కార్ట్

**విశాఖపట్నం, డిసెంబర్22, మేజర్‌న్యూస్:** భారతదేశపు స్వదేశీ ఇ-కామర్స్ మార్కెట్ ప్లేస్ అయిన ఫ్లిప్‌కార్ట్, ఈరోజు తమ 2025 పండుగ సీజన్ కు సంబంధించి కీలక మైలురాళ్లను ప్రకటించింది. వ్యాప్తి, వేగం మరియు సామాజిక ప్రభావాన్ని ఇది వెల్లడి చేసింది. దాని బలమైన లాజిస్టిక్స్ నెట్‌వర్క్ ద్వారా శక్తిని పొందిన బిగ్ బిలియన్ డేస్ రికార్డు వాల్యూమ్‌లను ఫుల్ ఫిల్ చేసింది, దాదాపు తక్షణ డెలివరీలను సాధ్యం చేసింది. దాని ప్రాంతీయ కార్యకలాపాలను గణనీయంగా విస్తరించింది. దాదాపు 4 లక్షలకు పైగా సీజనల్ ఉద్యోగాలు కల్పించింది. అత్యంత డిమాండ్ ఉన్న రోజులలో, ఫ్లిప్‌కార్ట్ నిమిషానికి 5,000 కంటే ఎక్కువ షిప్‌మెంట్‌లను చేసింది, ఇది సాంకేతికత-ఆధారిత , డిమాండ్-సెన్సిటివ్ సరఫరా చైన్ మౌలిక సదుపాయాల ద్వారా సాధ్యమైంది. గత సంవత్సరంతో పోలిస్తే ఒకే రోజు, మరుసటి రోజు డెలివరీలలో 44 శాతం పెరుగుదలను కంపెనీ చూసింది, ఇది పెరుగుతున్న కస్టమర్ అంచనాలను ప్రతిబింబిస్తుంది మరియు చివరి మైలు సామర్థ్యాలను మెరుగుపరిచింది. సగటున గంటకు 3 లక్షలకు పైగా ఆర్డర్స్ ఫుల్ ఫిల్మెంట్ తో ఒకే రోజులో 7.3 మిలియన్లకు పైగా షిప్‌మెంట్‌లు ఫుల్ ఫిల్ చేయబడ్డాయి. ఫ్లిప్‌కార్ట్ యొక్క నెట్‌వర్క్ వ్యాప్తి పరంగా ఖచ్చితత్వాన్ని ప్రదర్శించింది. దీనికి ఒక అద్భుతమైన ఉదాహరణలో, అర్ధరాత్రి వేళా చేసిన ఒక ఆర్డర్ ను కేవలం 15 నిమిషాల్లో ఒక డెలివరీ చేయబడింది మరియు డెలివరీ అయిన 36 నిమిషాల్లోనే టీవీ ఇన్‌స్టాలేషన్ పూర్తయింది, ఇది కస్టమర్ ఆనందానికి కొత్త ప్రమాణాలను నెలకొల్పిందని ఫ్లిప్‌కార్ట్ గ్రూప్, కస్టమర్ ఎక్స్‌పీరియన్స్ & రీ-కామర్స్, సీనియర్ వైస్ ప్రెసిడెంట్ మరియు సప్లై చైన్ హెడ్ హేమంత్ బద్రి ఈ సందర్భంగా చెప్పారు.

# పాఠశాలల ప్రతి బిల్లు డీడీఓ అకౌంట్ ద్వారా చేయాలి

**- డీఈఓ అప్పారావు నాయుడు**



**అనకాపల్లి, డిసెంబర్ 22, మేజర్‌న్యూస్:** జిల్లా విద్యాశాఖ అధికారి గిడ్జి అప్పారావు నాయుడు ఆదేశాల మేరకు అనకాపల్లి జిల్లా పరిధిలోని అన్ని పీఎం శ్రీ పాఠశాలల ప్రధానోపాధ్యాయులు / ప్రిన్సిపాల్స్ కోసం ఎస్ఎన్ఏ ష్పార్ష్ - ఫైనాన్స్ సంబంధిత వర్క్ షాప్/ సమావేశం సోమవారం ఉదయం 10.00 గంటల నుంచి 4.00 గంటల వరకు స్థానిక టౌన్ గర్ల్స్ హై స్కూల్ ల్లో నిర్వహించారు. ఈ సమావేశానికి ఫేజ్-1, 2, 7 పరిధిలోని పీఎం శ్రీ పాఠశాలల ప్రధానోపాధ్యాయులు / ప్రిన్సిపాల్స్ అందరూ హాజరై, ఫైనాన్స్కు సంబంధించిన కీలక అంశాలపై శిక్షణ పొందారు. ఈ సందర్భంగా జిల్లా విద్యాశాఖ అధికారి అప్పారావు నాయుడు మాట్లాడుతూ ఇక నుంచి పాఠశాలలకు సంబంధించిన ప్రతి బిల్లు కూడా పీఎఫ్ఎంఎస్ ద్వారా కాకుండా, డీడీఓ అకౌంట్ ద్వారా సీఎఫ్ఎంఎస్(ట్రెజరీ) పోర్టల్లోనే సబ్మిట్ చేయవలసి ఉంటుందని, ఈ కొత్త విధానాన్ని ఖచ్చితంగా పాటించాలని సూచించారు. ప్రస్తుతం విడుదలైన వివిధ గ్రాంట్స్ ను కూడా ఇదే విధానంలో వినియోగించాల్సి ఉంటుందని స్పష్టం చేశారు. అలాగే ఎస్ఎన్ఏ ష్పార్ష్ ద్వారా సీఎఫ్ఎంఎస్ పోర్టల్ బడ్జెట్ మేనేజ్మెంట్, బిల్ ప్రాసెసింగ్ విధానంపై పూర్తి స్థాయిలో చర్చించి, ప్రధానోపాధ్యాయులకు ప్రాయోగిక శిక్షణ అందజేశారు. పీఎం శ్రీ పాఠశాలలకు వచ్చిన నిధులను విద్యార్థుల అభివృద్ధి కోసం సక్రమంగా వినియోగించుకోవాలని, నిధులు వినియోగించిన వెంటనే సకాలంలో అప్లోడ్ చేయాలని సూచించారు. అదేవిధంగా పదవ తరగతి యాక్షన్ ప్లాన్ను కట్టుదిట్టంగా అమలు చేసి, శత శాతం ఫలితాలు సాధించే దిశగా ప్రధానోపాధ్యాయులు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని జిల్లా విద్యాశాఖ అధికారి ఆదేశించారు. ఈ కార్యక్రమంలో రిసోర్స్ పర్సన్స్ గా శేఖర్, ఖగేష్, ఏఎంఓ కెజియా పాల్గొని, ఫైనాన్స్ విధానాలపై మార్గనిర్దేశం చేశారు.

# ప్రజా సేవలో జనసేన పార్టీ

**- పార్టీ నియోజకవర్గ ఇన్చార్జ్ భీమరశెట్టిరామ్కి**



**అనకాపల్లి ప్రతినిధి, డిసెంబర్ 22, మేజర్ న్యూస్:** నియోజకవర్గంలో ప్రజా సమస్యలు తీర్చడంలో జనసేన పార్టీ ఎల్లవేళలా ముందంజలో ఉంటుందని పార్టీ నియోజకవర్గ ఇన్చార్జ్ బీమర్శెట్టి రామ్కి అన్నారు. సోమవారం స్థానిక జనసేన పార్టీ కార్యాలయంలో స్థానిక అనకాపల్లి నియోజకవర్గ ప్రజల మరియు కూటమి కార్యకర్తలు నుండి వారి సమస్యలకు సంబంధించిన వినతి పత్రాలను స్వీకరించారు. సమస్యలను శ్రద్ధగా విన్న అనకాపల్లి నియోజకవర్గ జనసేన పార్టీ ఇంచార్జ్ భీమరశెట్టి రామ్కి వారి సమస్యలపై సానుకూలంగా స్పందించి మాజీ మంత్రి అనకాపల్లి శాసనసభ్యులు కొణతాల రామకృష్ణ దృష్టికి తీసుకువెళ్లి అతి త్వరలోనే పరిష్కరించేందుకు తగు చర్యలు తీసుకుంటామని ప్రజలకు మరియు కార్యకర్తలకు హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా, ప్రజల సమస్యల పరిష్కారానికి జనసేన పార్టీ ఎల్లప్పుడూ అండగా నిలబడుతుందని ఆయన తెలియజేశారు.

# సర్వే సర్టిఫికెట్లు ఇకపై ఆన్ లైన్ లో జారీ

**- ప్రజలు కార్యాలయాల చుట్టూ తిరగనవసరం లేదు**

**- జీవీఎంసీ కమిషనర్ వినూత్న ఆలోచనకు అభినందనలు**




**విశాఖపట్నం, డిసెంబర్ 22, మేజర్‌న్యూస్:** మహా విశాఖపట్నం నగరపాలక సంస్థ పరిధిలోని భవనాలు, ఖాళీ స్థలాలకు ఇకపై సర్వే సర్టిఫికెట్లు జీవీఎంసీ వెబ్సైట్ ద్వారా ఆన్ లైన్ లోనే పొందవచ్చునని నగర మేయర్ పీలా శ్రీనివాసరావు పేర్కొన్నారు. సోమవారం ఆయన జీవీఎంసీ ప్రధాన కార్యాలయంలోని సమావేశమందిరంలో సర్వే సర్టిఫికెట్ అప్లికేషన్ ను జీవీఎంసీ కమిషనర్ కేతన్ గార్గ్ తో కలిసి లాంఛనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా నగర మేయర్ మాట్లాడుతూ నగర పరిధిలో భవనాలు, ఖాళీ స్థలాలకు సర్వే సర్టిఫికేట్ పొందవలసి ఉన్నందున ప్రజలకు ఇబ్బందులు లేకుండా జీవీఎంసీ కమిషనర్ వినూత్న ఆలోచనతో సర్వే సర్టిఫికెట్లను జీవీఎంసీ వెబ్సైట్ ద్వారా ఇకపై సులభంగా ఆన్లైన్ లోనే జారీ చేసేందుకు శ్రీకరం చుట్టారని తెలిపారు. అందుకు సంబంధించిన అప్లికేషను నేడు లాంఛనంగా ప్రారంభించడం జరిగిందని తెలిపారు. సర్వే సర్టిఫికెట్లు మాన్యువల్ పద్ధతిలో జరుగుతున్నందున ప్రజలు ఎక్కువ సమయం వెచ్చించడంతోపాటు కార్యాలయాలు చుట్టూ తిరగడం జరుగుతుందని, ఈ సర్వే సర్టిఫికెట్లు ఆన్లైన్లో దరఖాస్తు చేయడం వలన వారం రోజుల్లోనే సర్వే సర్టిఫికెట్ను పొందువచ్చునన్నారు . అలాగే ఆన్లైన్లో దరఖాస్తు చేసుకున్న దరఖాస్తు ఏ స్థాయిలో ఉందో నేరుగా తెలుసుకోవచ్చునన్నారు. అలాగే అధికారులు సర్వే సర్టిఫికెట్లు వారం రోజుల్లో ఆన్లైన్ లోనే జారీ అయ్యేలా చర్యలు చేపట్టాలని ఆదేశించారు. అనంతరం జీవీఎంసీ కమిషనర్ మాట్లాడుతూ ప్రజలు సౌకర్యార్థం జీవీఎంసీ పరిధిలోని భవనాలు, ఖాళీ స్థలాలకు సర్వే సర్టిఫికెట్లు పొందేందుకు మాన్యువల్ పద్ధతి కాకుండా ఇకపై జీవీఎంసీ వెబ్సైట్ ద్వారా ఆన్లైన్ పద్ధతిలో పొందేందుకు నేడు సర్వే సర్టిఫికేట్ అప్లికేషన్ లాంఛనంగా ప్రారంభించడం జరిగిందని తెలిపారు. సర్వే సర్టిఫికెట్ల కొరకు ప్రజలు జీవీఎంసీ ప్రధాన కార్యాలయం జోనల్ కార్యాలయాల చుట్టూ తిరగకుండా ఇకపై వారం రోజులలో సులభంగా ఆన్లైన్లోనే సర్వే సర్టిఫికేట్ పొందవచ్చునన్నారు. అలాగే దరఖాస్తుదారుడు సర్వే సర్టిఫికెట్ కొరకు పెట్టుకున్న దరఖాస్తు ఏ స్థాయిలో ఉందో నేరుగా ఆన్లైన్లో దరఖాసుదారులు తెలుసుకోవచ్చునని తెలిపారు. జీవీఎంసీ పరిధిలో గల అర్బన్ ల్యాండ్ సీలింగ్, ప్రభుత్వ భూములు సర్వే కూడా మండల రెవెన్యూ ఆఫీసు ద్వారా ఆన్లైన్ అప్లికేషన్ కార్యాచరణ జరుగుతుందన్నారు. రెవిన్యూ, పట్టణ ప్రణాళిక అధికారులకు, వార్డ్ సచివాలయం కార్యదర్శిలకు సర్వే సర్టిఫికెట్లు ఆన్లైన్లో పద్ధతిలో త్వరతగతిన పంపించేందుకు ప్రత్యేక శిక్షణ ఇప్పించాలని జీవీఎంసీ ఉన్నతాధికారులను కమిషనర్ ఆదేశించారు. "సర్వే సర్టిఫికెట్ కొరకు ఆన్లైన్ లో దరఖాస్తు చేసుకొను ప్రక్రియ ఈ క్రింద పొందుపరచడమైనది." పౌరులు అధికారిక జీవీఎంసీ వెబ్‌సైట్ ద్వారా తమ లాగిన్ వివరాలతో ప్రవేశించి లేదా కొత్త వినియోగదారులుగా నమోదు చేసుకుని సర్వేయర్ సర్టిఫికేట్ కోసం దరఖాస్తు చేసుకోవచ్చు. www.gvmc.gov.in వెబ్సైట్ నందు లాగిన్ అయిన తర్వాత, విభాగాన్ని ఎంపిక చేసుకుని దరఖాస్తుదారుడి వివరాలు, ఆస్తి వివరాలు నమోదు చేసి, అవసరమైన సహాయక పత్రాలను అప్‌లోడ్ చేస్తూ ఆన్‌లైన్ నమోదు ఫారమ్‌ను పూరించాలి. దరఖాస్తు సమర్పించిన వెంటనే, దరఖాస్తు స్థితిని అనుసరించేందుకు ప్రత్యేక రిఫరెన్స్ నంబర్ సృష్టించబడుతుంది. ఎంచుకున్న జోన్ ఆధారంగా దరఖాస్తు సంబంధిత టౌన్ సర్వేయర్‌కు పంపబడుతుంది. టౌన్ సర్వేయర్ సమర్పించిన వివరాలు మరియు పత్రాలను పరిశీలించి సంబంధిత ప్రక్రియను జరుపుతారు. టౌన్ సర్వేయర్ ఆమోదించిన అనంతరం, దరఖాస్తు ఎస్టేట్ అధికారికి తుది పరిశీలన కోసం పంపబడుతుంది. ఎస్టేట్ అధికారి ఆమోదించిన తర్వాత, విభాగంలో సర్వేయర్ సర్టిఫికేట్ రూపొందించబడుతుంది. అక్కడి నుంచి దానిని వీక్షించి డౌన్‌లోడ్ చేసుకోవచ్చును. ఈ కార్యక్రమంలో జీవీఎంసీ అదనపు కమిషనర్లు డివి రమణమూర్తి, ఎస్ ఎస్ వర్మ,, చీఫ్ సిటీ ప్రభాకర్ రావు , ప్రధాన వైద్యాధికారి డాక్టర్ ఇఎన్వి నరేష్ కుమార్ డిప్యూటీ కమిషనర్ రెవెన్యూ ఎస్. శ్రీనివాసరావు , వ్యయపరిశీలకులు సి.వాసుదేవ రెడ్డి,ఇతర అధికారులు పాల్గొన్నారు.

# జీవీఎంసీ సాధించిన అవార్డులను ప్రదర్శించిన మేయర్, కమిషనర్



విశాఖపట్నం, మేజర్ న్యూస్: 47వ ఆల్ ఇండియా పబ్లిక్ రిలేషన్స్ కాన్ఫరెన్స్ లో జీవీఎంసీ కి మూడు ప్రతిష్టాత్మక పీ.ఆర్.ఎస్.ఐ-2025 జాతీయ అవార్డులు దక్కడం పై నగర మేయర్ పీల శ్రీనివాసరావు, జీవీఎంసీ కమిషనర్ కేతన్ గార్గ్ ఆయా సంబంధిత అధికారులను అభినందించారు. సోమవారం జీవీఎంసీ ప్రధాన కార్యాలయంలోని సమావేశ మందిరం లో పీ.ఆర్.ఎస్.ఐ జాతీయ అవార్డులను జీవీఎంసీ అదనపు కమిషనర్లు డి.వి రమణమూర్తి, ఎస్.ఎస్.వర్మ , పబ్లిక్ రిలేషన్స్ ఆఫీసర్ ఎన్. నాగేశ్వరరావు నగర మేయర్ కు, జీవీఎంసీ కమిషనర్ కు చూపించి అందించారు. ఈ సందర్భంగా నగర మేయర్ మాట్లాడుతూ 47వ ఆల్ ఇండియా పబ్లిక్ రిలేషన్స్ కాన్ఫరెన్స్ లో జీవీఎంసీ కి పీ.ఆర్.ఎస్.ఐ-2025 లో 3 ప్రతిష్టాత్మక జాతీయ అవార్డులు దక్కడంపై సంబంధిత అధికారులను అభినందించడం జరిగిందని తెలిపారు. "బెస్ట్ సి ఎస్ ఆర్ ప్రాజెక్ట్ ఫర్ చైల్డ్ కేర్" లోను," బెస్ట్ యూజ్ ఆఫ్ సోషల్ మీడియా ఇన్ ఎ కార్పొరేట్ క్యాంపెయిన్" లోను ప్రథమ స్థానాలు కైవసం చేసుకొనగా, "ఉమెన్స్ ఎంపవర్మెంట్ అండ్ కమ్యూనిటీ డెవలప్మెంట్ " కేటగిరిలో లో ద్వితీయ స్థానం జీవీఎంసీ సాధించిందని మేయర్ తెలిపారు. అలాగే ఇటువంటి మరిన్ని ప్రతిష్టాత్మకమైన అవార్డులను జీవీఎంసీ లో ఉన్న ప్రతి విభాగం లో కూడా వారి కార్యాచరణ దిశగా అవార్డులను సాధించేందుకు కృషి చేయాలని ఆశాభావాన్ని వ్యక్తం చేశారు. అనంతరం జీవీఎంసీ కమిషనర్ మాట్లాడుతూ పబ్లిక్ రిలేషన్స్ సొసైటీ ఆఫ్ ఇండియా 2047" అనే థీమ్ తో ఉత్తరాఖండ రాష్ట్రం డెహ్రాడూన్ లో ఈ నెల 13 నుండి 15 వరకు నిర్వహించిన 47వ అఖిలభారత పబ్లిక్ రిలేషన్ కాన్ఫరెన్స్లో 2025లో జీవీఎంసీ మూడు ప్రతిష్టాత్మక పి.ఆర్.ఎస్.ఐ - 2025 జాతీయ అవార్డులను సాధించడం జీవీఎంసీ కి ఎంతో గర్వ కారణమని కమిషనర్ తెలిపారు. ఈ అవార్డులు విశాఖ నగర ప్రజలు ప్రజాప్రతినిధులు, కౌన్సిల్ సభ్యులు, అందించిన నిరంతర సహకారము, భాగస్వామ్య ప్రోత్సాహంతోనే ఇది సాధ్యమైందని కమిషనర్ తెలిపారు. ఇటువంటి అవార్డులు అధికారులు సామాజిక అభివృద్ధిపై దృష్టి సారించి మరెన్నో అవార్డులు దక్కేలా జీవీఎంసీ లో గల అన్ని విభాగాలలో అధికారులు ,ఉద్యోగులు విశాఖ నగర అభివృద్ధి దిశగా ప్రతిభను కనబరిచి అవార్డుల సాధనకు కృషి చేయాలని కమిషనర్ అధికారులకు ఉద్యోగులకు సూచించారు . ఈ కార్యక్రమంలో జివిఎంసి ఉన్నతాధికారులు, ఇంజనీర్ ఉద్యోగులు తదితరులు పాల్గొన్నారు.